వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 25 అక్టోబర్ 2025

16 పేజీలు



## అమర వీరుల త్యాగాలు వృధా కావు : కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

2లో





# చివరికి వాన గండం

## అకాల వర్షాలతో దిగులు చెందుతున్న రైతాంగం

- గింజ పాలు పోసుకునే దశలో ఉన్న వరి పంట ఒకవైపు..
- కోతకు వచ్చిన వరి పంట మరోవైపు..
- వర్షాబావ పరిస్థితులలో తెగుళ్ల ముంగిట పలు పంటలు
- వర్షానికి తడిసి ముద్ద అవుతున్న పత్తి
- తడిసిన పత్తి నల్లగా మారి మద్దతు ధర దక్కదని రైతులు దిగులు.
- పెట్టుబడి,రెక్కల కష్టమంతా వాన పాలవుతోందని అన్నదాత ఆవేదన

అల్పపీడన ప్రభావంతో జిల్లాల కురుస్తున్న అకాల వర్షాలకి రైతులు దిగులు చెందుతున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా వరి పంట 1లక్షా 25 వేల ఎకరాలలో సాగులో ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నా రకాల వరి సాగుకి బోనస్ 500 రూపాయలు అదనంగా ఇస్తుంది.ఈ క్రమంలో జిల్లాలో రైతులు మునుపెన్నడూ లేని విధంగా 72 వేల ఎకరాలలో సన్న రకాల వరి సాగుకి మొగ్గు చూపారు.గత ఖరీఫ్ సీజన్లో ములుగు జిల్లాలో సన్న రకాలు 60 వేల ఎకరాలలో సాగుచేసినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



16లో

## సీసీఐ కేంద్రాల్లో విక్రయించి మద్ధతు ధర పొందాలి

- కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ తప్పనిసరి - కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ

పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. జనగామ మండలంలోని ఓబుల్‌కేశవపూర్ గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ప్రారంభించారు.



## పల్లెల్లో దళారుల దందా

- నిబంధనలు ఉల్లంఘించి పత్తి కొనుగోళ్లు
- ఇష్టారీతిన ధర చెల్లిస్తున్న వ్యాపారులు
- తేమ పేరిట కోత..
- నష్టపోతున్న రైతులు
- ప్రభుత్వ ఆదాయానికి గండిపట్టించుకోని అధికారులు

పరకాల ప్రభాత వార్త : తెల్ల బంగారంగా పిలిచే పత్తి పంట రైతుల పాలిట శాపంగా మారుతుంది. ఈ సంవత్సరం వర్షాలు కురవడంతో ఒక ఎకరానికి సుమారుగా 6 క్వింటాల నుంచి 8 క్వింటాలు మాత్రమే వచ్చింది. పంట సాగు పెట్టుబడులకు ఇతరుల వద్ద అప్పు తెచ్చి రైతులు పంట సాగు చేశారు. అరకొరగా పండిన పంటను అమ్ముకుం దామంటే మార్కెట్‌లో ధర తగ్గడంతో పత్తి రైతుల ఆశలు అడిఆశలవు తున్నాయి. పత్తి కొనుగోళ్లు మొదల య్యాయో లేదో.. దళారులు రంగంలోకి దిగారు. పల్లెల్లో ఇష్టానుసారంగా పత్తిని కొనుగోళ్లు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. మార్కెట్ యార్డుల్లో పత్తిని కొనుగోలు చేయాల్సి ఉండగా, అధికారుల కాలయాపన వల్ల రైతులు ఇబ్బందిపడక తప్పడం లేదు.

2లో



16లో

## భారతావనికి బాలలే భారమా..?

### బడికి దూరమై.. సమాజానికి దూరమై... పంచర్ దుకాణంలోనే మగ్గుతున్న బాల్యం..!

కాటారం, ప్రభాతవార్త : పీడిత సమాజంలో పీడనకు ఒక వర్గం బాలలు బలవుతున్నారు. అందుకే బాలలు వేసే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేని స్థితిలో భారత సమాజం ఉందంటే అతిశయోక్తి కాదు. సమాజంలో మూడు వంతులుగా ఉన్న బాలల స్థితిగతులను పరిశీలించాల్సిందే.

# చివరికి వాన గండం

అకాల వర్షాలతో దిగులు చెందుతున్న రైతాంగం

గింజ పాలు పోసుకునే దశలో ఉన్న వరి పంట ఒకవైపు..

కోతకు వచ్చిన వరి పంట మరోవైపు..

వర్షాబావ పరిస్థితులలో తెగుళ్ల ముంగిట పలు పంటలు

వర్షానికి తడిసి ముద్ద అవుతున్న పత్తి

తడిసిన పత్తి నల్లగా మారి మద్దతు ధర దక్కదని రైతులు దిగులు.

పెట్టుబడి, రెక్కల కష్టమంతా వాన పాలవుతోందని అన్నదాత ఆవేదన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

అల్పపీడన ప్రభావంతో జిల్లాల కురుస్తున్న అకాల వర్షాలకి రైతులు దిగులు చెందుతున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా వరి పంట 1లక్షా 25 వేల ఎకరాలలో సాగులో ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నా రకాల వరి సాగుకి బోనస్ 500 రూపాయలు అదనంగా ఇస్తుంది.ఈ క్రమంలో జిల్లాలో రైతులు మునుపెన్నడూ లేని విధంగా 72 వేల ఎకరాలలో సన్న రకాల వరి సాగుకి మొగ్గు చూపారు.గత ఖరీఫ్ సీజన్లో ములుగు జిల్లాలో సన్న రకాలు 60 వేల ఎకరాలలో సాగుచేసినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. పత్తి పంట 23 వేల ఎకరాలలో సాగులో ఉంది. మే చివరి వారం నుండి జూన్ నెల చివరి వరకు విత్తిన పత్తి పంట పక్వానికి వచ్చి రైతులకి మొదటి విడత పత్తి పంట చేతికి వచ్చే దశ ఇది.ఈ క్రమంలో కురుస్తున్న అకాల వర్షాలకు పంట చేను మీద ఉన్న పత్తి వర్షానికి తడిసి ముద్దవుతుంది. వర్షానికి తడిసిన పత్తి నల్లగా మారి మొలకెత్తుతుంది. ఇటువంటి పత్తికి మార్కెట్లో డిమాండ్ ఉండదు.ఒక్కొక్క ఎకరా పత్తి పంసాగుకి 35 వేల రూపాయల వరకు రైతులు పెట్టుబడి పెట్టి ఉన్నారు.ఈ అకాల వర్షాలు పత్తి రైతుకు పెద్ద నష్టమే మిగుల్చుతుంది.ఈ సంవత్సరం కూడా పత్తి రైతు నష్టాల బాట నుండి గట్టు ఎక్కే పరిస్థితి లేదు.చిఖివరిఖికి వాన గండం..గింజ పాలు పోసుకునే దశలో ఉన్న వరి పంట ఒకవైపు,కోతకు వచ్చిన స్వల్పకాలిక రకాల వరి పంట ఒకవైపు. ఈ క్రమంలో కురుస్తుఅ్నకాల వర్షాలతో వరి సాగు రైతు దిగులుగా ఉన్నాడు.గింజ పాలు పోసుకునే దశలో ఉన్న వరి పంట ఈ అకాల వర్షాల ప్రభావంతో పంట దిగుబడి తగ్గుతుంది. ఈ వాతావరణ పరిస్థితుల్లో వరి పైరుకు మానిపండు,కంకి నల్లి తెగుళ్లు ఆశించే అవకాశం వుంది.పంట పక్వానికి వచ్చే దశలో కురుస్తున్న వర్షాలు రైతుల కలలను కొట్టిపారేస్తున్నాయి.కోతకు సిద్ధమైన వరి,పత్తి, పంటలు ఈదురు గాలులు, భారీ వర్షాల ప్రభావానికి లోనై పడిపోయే అవకాశం ఉంది. విజయ్ కుమార్.పత్తి పంట సాగు రైతు.బ్యాంకు అప్పులతో తీసుకున్న డబ్బులు పెట్టి పంట సాగు చేశాం.ఇప్పుడు ఈ అకాల వర్షాల వల్ల పత్తికి సరియైన ధర రావడం లేదు. పంట చేను మీద ఉన్న పత్తి ఇప్పటికే కొంత నల్లగా మారింది. ఈ వర్షాలు ఇలాగే కొనసాగితే చేను మీదే పత్తి పంట మొలకెత్తుతుంది. ఈ క్రమంలో పత్తి సాగు నష్టమే మిగిల్చేలా కనబడుతుంది. ఇంట్లో ఒక్క రూపాయి లేదు.వర్షాలు ఆగకపోతే నష్టం ఇంకా పెరుగుతుంది. మల్లమ్మరి పంట సాగు మహిళా రైతు.5 ఎకరాలలో సన్న రకం వరి పంట సాగు చేశాము. 20 రోజులలో వరి కోతకు వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యం సాగుకి బోనస్ ప్రకటించడంతో, సన్న ధాన్యం వరి సాగుకు కొంత ఖర్చు ఎక్కువైనా భారం అనుకోకుండా బోనస్ వస్తుందన్న భరోసాతో సన్న రకం సాగు చేసాం.కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కంకి నల్లి సోకుతుంది.దీనివలన సన్న ధాన్యం నాణ్యతగా దిగుబడి రాదేమోనని భయంగా ఉంది.ఇదే జరిగితే అధికంగా అప్పుల భారం అవుతోంది.మెరుగైన యాజమాన్య పద్ధతుల వల్ల కొంనష్ట నివారణ తగ్గించవచ్చు.వి.సురేష్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి. భారీ వర్షాల వల్ల పంటలకు, దిగుబడి పరంగాపంట నష్టం కాకుండా మేలైన యాజమాన్య పద్ధతులు కొన్ని పాటించాలి. పంటలలో అధినీటి నిల్వ వల్ల చీడపీడల బెడద పెరుగుతోంది. దాన్ని నివారించేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి. వరి, పత్తి, మొక్కజొన్న ప్రస్తుతమున్న వాతావరణం పరిస్థితులలో పంట దశలో కొన్ని రకాల చీడపీడలు అధికంగా వచ్చే అవకాశం ఉంది.దానికి ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల నష్టాల నుంచి కొంత మేరకు కాపాడవచ్చు. వరి పంటలో మానిపండు తెగులు నివారణకు వెన్ను బయటకు వచ్చే దశలో ఉన్న పొలాల్లో ట్రోపికోనజోల్ మందును లీటరు నీటికి ఒక మిల్లీ లీటరు చొప్పున కలిపి పిచికారీ చేయాలి. కంకినల్లి నివారణకు ప్రొఫెనోఫాస్ మందును లీటరు నీటికి 2 మిల్లీలీటర్ల చొప్పున కలిపి పిచికారీ చేయాలి.కోత దశ చేను పడిపోకుండా ఉండి, నిద్రావస్థ కలిగిన వరి రకాల్లో నష్టం తక్కువగా ఉంటుంది. నిద్రావస్థ లేనటువంటి బి.పి.టి 5204 వంటి రకాలు నీటమునిగితే గింజ మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుంది. నిద్రావస్థ ఉన్న రకాల్లో కూడా చేను పడిపోయి వారం రోజులకన్నా ఎక్కువగా నీట మునిగినట్లయితే గింజల్లో నిద్రావస్థ తొలిగి చేనుపైనే మొలకవచ్చే అవకాశం ఉంది.దీని నివారణకు 5 శాతం ఉప్పు ద్రావణాన్ని చేసుపై పిచికారీ చేయాలి.



మెరుగైన కొన్ని యాజమాన్య పద్ధతుల వల్ల నష్ట నివారణ తగ్గించవచ్చు అంటున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.సురేష్ కుమార్. జిల్లాలో సాగవుతున్న పలు పంటల వివరాలు. వరి 1లక్షా 25 వేల ఎకరాలు.పత్తి 23 వేల ఎకరాలు.మొక్కజొన్న 8 వేల ఎకరాలు.మిర్చి 23 వేల ఎకరాలు(ప్రస్తుతానికి).

# పల్లెల్లో దళారుల దందా

నిబంధనలు ఉల్లంఘించి పత్తి కొనుగోళ్లు

ఇష్టారీతిన ధర చెల్లిస్తున్న వ్యాపారులు

తేమ పేరిట కోత.. నష్టపోతున్న రైతులు

ప్రభుత్వ ఆదాయానికి గండిపట్టించుకోని అధికారులు

**పరకాల ప్రభాత వార్త :** తెల్ల బంగారంగా పిలిచే పత్తి పంట రైతుల పాలిట శాపంగా మారుతుంది. ఈ సంవత్సరం వర్షాలు కురవడంతో ఒక ఎకరానికి సుమారుగా 6 క్వింటాల నుంచి 8 క్వింటాలు మాత్రమే వచ్చింది. పంట సాగు పెట్టుబడులకు ఇతరుల వద్ద అప్పు తెచ్చి రైతులు పంట సాగు చేశారు. అరకొరగా పండిన పంటను అమ్ముకుందామంటే మార్కెట్లో ధర తగ్గడంతో పత్తి రైతుల ఆశలు అడిఆశలవుతున్నాయి.పత్తి కొనుగోళ్లు మొదలయ్యాయో లేదో.. దళారులు రంగంలోకి దిగారు. పల్లెల్లో ఇష్టానుసారంగా పత్తిని కొనుగోళ్లు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. మార్కెట్ యార్డుల్లో పత్తిని కొనుగోలు చేయాల్సి ఉండగా, అధికారుల కాలయాపన వల్ల రైతులు ఇబ్బందిపడక తప్పడం లేదు. పంట అమ్ముకొని అప్పులు తీర్చాలనుకునే రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తుండగా, ఇదే అదనుగా భావించి వారు దోచుకుంటున్నారు. సీసీఐ పత్తి ధర రూ.8,110గా నిర్ణయించగా, వ్యాపారులు నిర్ణయించిన ధరకే విక్రయించుకోవాల్సి వస్తుంది. ఇష్టానుసారంగా గ్రామాల్లో రైతుల వద్ద కొనుగోళ్లు చేపడుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ను ఏమాత్రం లెక్క చేయకుండా క్వింటాలుకు రూ. 1000 నుంచి రూ. 1500 వరకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం యేటా మద్ద తు ధర ప్రకటిస్తున్నా.. అధికారుల ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో రైతులకు ఈ పరిస్థితి తప్పడం లేదు.పల్లెలకు వెళ్లి.. కాంటాలు పెట్టి..పరకాల డివిజన్ లోని పత్తి వ్యాపారులు పరకాల, నడికూడ, శాయంపేట తదితర మండలాల్లోని పల్లెలకు వెళ్లి.. కాంటాలు పెట్టి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 8110 ఉండగా, పత్తి తేమ పేరిట క్వింటాలుకు రూ. 6000 నుంచి రూ. 6500 చొప్పున చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. 8శాతం వరకు తేమ ఉన్న పత్తికి పూర్తి మద్దతు ధర ఇవ్వాలని, 12శాతం తే మ ఉంటే రూ. 8 వేల ధర ఇవ్వాలని ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోవడం లేదు. తేమ పేరిట కోత లు విధిస్తున్నారు. ఇక్కడ సేకరించిన పత్తిని వాహనాల్లో తమ వ్యాపార సముదాయాలకు తరలించుకుంటున్నారు. సీసీఐ కంటే ముందే కొనుగోళ్లు ప్రారంభించి తమ గోదాముల్లో నిల్వ చేసుకుంటున్నారు. పరకాల, శాయంపేట తో పాటు ఆత్మకూర్ మార్కెట్ కమిటీలు కొనుగోళ్లు ప్రారంభించలేదు. దీంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి ట్యాక్సీ రూపంలో రావాల్సిన ఆదాయానికి కూడా గండిపడుతోంది. గ్రామాల్లో విచ్చలవిడిగా జీరో వ్యాపారం సాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.కొనుగోలు కేంద్రాల ఆలస్యం..పత్తి కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభిస్తే రైతులకు ఉపయోగకరంగా ఉండేది. గత రెండు సీజన్లో నవంబర్ నెలలో కేంద్రాల ప్రారంభమయ్యాయి. ఈ సీజన్లో కూడా ప్రతి కొనుగోలు కేంద్రాలు నవంబర్ లోనే ప్రారంభమవుతాయనే అనుమానంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు పత్తి విక్రయిస్తున్నారు. రైతులు పత్తిని మిల్లులకు, ప్రైవేటు వ్యాపారాలకు క్వింటాకు రూ.5800 నుంచి రూ.6800 వరకు విక్రయిస్తున్నారు. దీనికి రెండు కిలోల తరుగు, రెండు శాతం కమీషన్. పత్తిలో తేమ ఎక్కువగా ఉంటోందని, ధర తగ్గిస్తున్నామని వ్యాపారాలు చెబుతున్నారు. ఖర్చులు బారెడు లాభాలు చారెడు..పత్తి పంటను పండించాలంటే రైతులకు విపరీతమైన ఖర్చులు అవుతున్నాయి. విత్తనాల సేకరణ, విత్తనాలు నాటడం, వ్యవసాయ కూలీల ఖర్చులు, పిచికారి మందులు లాంటివి కలిసి పత్తి రైతులకు ఎకరానికి సుమారుగా రూ. 30వేల నుంచి రూ. 35వేల వరకు ఖర్చవుతుంది. ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర కాని, ప్రైవేట్ వ్యాపారులు కల్పిస్తున్న ధరలు కానీ రైతులకు ఏ విధంగా మేలు చేర్చు విధంగా లేవు. సంబంధిత అధికారులు స్పందించి పరకాల డివిజన్ లోని మండల కేంద్రాల్లో కూడా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర రైతులకు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.





# పోలీసు అమర వీరుల త్యాగాలు వృధా కావు : కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** అమర వీరుల త్యాగాలు వృధా కావని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో శనివారం రక్తదాన శిబిరాన్ని అయన ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్,స్థానిక పోలీస్ స్టేషన్ల అధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని రాణి రుద్రమదేవి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది యువతకు స్పూర్తి కలిగించే రీతిలో ఈ రక్తదాన శిబిరంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్వచ్ఛందంగా రక్తందానం చేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్,లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగ తంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న ఆపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్య నారాయణ, నాగయ్య, జాన్ నర్సింహులు, జితేందర్ రెడ్డి,ఆర్.ఐలు సతీష్, శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్,స్పర్జన్, రాజ్, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డా. విజయ్ చందర్ రెడ్డి, ఇ. వి శ్రీనివాస్ రావు, రమణ రెడ్డితో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్ అధికారులు, పరిపాలన రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత స్థానాల్లో స్థిరపడి

# ఆదర్శంగా నిలవాలి..

ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్పూర్తిగా ఉండాలి..

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి.. ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్..

నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ..

**తంగళ్లపల్లి,ప్రభాతవార్త :** విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి,వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపు నిచ్చారు.తంగళ్ళపల్లి మండలం నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు,సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు పరిశీలించారు. నాణ్యత సరిగా లేకపోవడంతో వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సరకుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థుల వసతి గదులు పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ మీ అధ్యాపకుల భోధన ఎలా ఉంది? పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారు? ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఎవరెవరు ఏయే విభాగాల్లో విద్యను అభ్యసించడానికి ఆసక్తిగా ఉన్నారు? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అనే వివరాలను క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్, తదితర రంగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు. మెనూ లో అందించే పోషకాహారం ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభతరం అవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీలో తహశీల్దార్ జయంత్,ప్రిన్సిపాల్ రాధ,తదితరులు ఉన్నారు.

# వంగర గురుకులంలో బాలిక ఆత్మహత్య

### ప్రిన్సిపల్ సిబ్బంది వేధింపులే తల్లిదండ్రుల ఫిర్యాదు

### ప్రిన్సిపల్ నుసస్పెండ్ చేయాలని :ప్రజాసంఘాలు

### విచారణ అనంతరం కారణాలు వెల్లడిస్తాం: డిఇఓ వాసంతి

*భీమదేవరపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని పివి స్వగ్రామం వంగర పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో బాలిక ఆత్మహత్య చేసుకోవడం సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై దివ్య తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వనం తిరుపతి మమత ల దంపతుల కుమార్తె





అయిన వనం శ్రీ వర్షిత వంగర గురుకుల పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలుగా విద్యాభ్యాసం కొనసాగిస్తూ ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నది. దీపావళి పండుగ సెలవులకు స్వగ్రాపం వెళ్లి నిన్నటి రోజున (ఈనెల 23న) తిరిగి మృతురాలు తండ్రి తిరుపతి పాఠశాలకు పంపించినానని ఈరోజు ఉదయం చరవాణి ద్వారా పాఠశాలలో ప్రిన్సిపల్ సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని భయాందోళనగా ఉందని తెలుపగా మృతురాలు తండ్రికి తెలుపగా ఈరోజు ఉదయం పాఠశాలకు చేరుకోగా ఆత్మహత్య చేసుకుందని మృతురాలు తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

**విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని: డిఇఓ వాసంతి**

హనుమకొండ జిల్లా విద్యాధికారి పివి రంగారావు గురుకుల సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శ్రీ వర్షిత ఈనెల 14న అనారోగ్య కారణంచే రాంపూర్ పాఠశాల నుండి వెళ్లిందని తిరిగి ఈనెల 23న మధ్యాహ్నం తండ్రి తిరుపతి చేర్పించి వెళ్లారని తెలిపారు. మృతురాలు వర్షిత తెలివైన అమ్మాయిని తరగతి గదిలో ప్రథమ స్థానంలో ఉంటుందని ఆత్మహత్యకు అనారోగ్య కారణాల కావచ్చు అని అన్నారు. విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ సంబంధిత సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని: ప్రజా సంఘాల డిమాండ్ వంగర గురుకుల పాఠశాల ఎదుట సిపిఐ నాయకులు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆదరి శ్రీనివాస్ గురుకుల పాఠశాల ఎదుట ధర్నా చేపట్టుతూ ప్రిన్సిపల్ తో పాటు బాలికల ఆత్మహత్యకు కారకులైనసంబంధిత సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలకు మండల అధికారుల సందడి డిఇఓ వాసంతి తో పాటు ఎంఈఓ సునితారాణి, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, సీఐ పులి రమేష్, ఏల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్, ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తదితర పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు




## రఘునాథపల్లిలో చోరీ..

### - 20వేల నగదు, మూడుతులాల వెండి ఆభరణాలు చోరీ

*రఘునాథపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త :*

గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. మండలకేంద్రంలోని బచ్చు వేణుగోపాల్, బచ్చు మురళీకృష్ణ అనే ఇద్దరు అన్నదమ్ములు ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లోని వారి బంధువుల ఇంటికి వెళ్లారు. గురువారం గుర్తుతెలియని వ్యక్తులు ఇంటితాళం పగులగొట్టి బీరువాలో ఉన్న రూ.20వేల నగదుతోపాటు మూడు తులాల వెండి అభరణాలను దొంగిలించారు. హైద్రాబాద్ నుండి శుక్రవారం తిరిగి వచ్చిన వేణు, మురళీకృష్ణకు ఇంటితాళం పగులగొట్టి ఉండడంతో ఇంట్లోకివెళ్లి చూడగా దొంగతనం జరిగినట్లు తెలిసింది. కాగా, అదేరోజు రాత్రి మండలకేంద్రంలో ఇంటిముందు పార్కుచేసి ఉన్న పాశంబన్నీకి చెందిన మోటారు సైకిల్ సైతం చోరీకి గురైంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## పత్తిరైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

*బచ్చన్నపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త :*

పత్తి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతుసంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. బచ్చన్నపేటలోని ప్రజాసంఘాల కార్యాలయంలో రైతుసంఘం మండల ఉపాధ్యక్షులు గాలయ్య అధ్యక్షతన ఏఐకేఎస్ రైతుసంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ శనివారం రోజున జనగామలోని పూసల భవన్‌లో జరిగే పత్తి రైతుల రాష్ట్ర సదస్సును పత్తి రైతులు వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పత్తి రైతులు కాపాస్ కిసాన్ యాపు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేయడంపై పత్తి రైతులు అయోమయంలో పడ్డారని, అనేకమంది రైతులు వద్ద స్మార్ట్‌ఫోన్లు లేక ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు ఉన్నారని, ప్రతిపత్తి రైతు పండించిన పత్తి ఇటువంటి పరిస్థితుల్లో ముందుగా రైతులకు అవగాహన లేక తప్పనిసరి కానీ వ్యవసాయ అధికారులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించక లేకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా పత్తి రైతులు ఎదుర్కొన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం జరిగే పత్తి రైతుల సదస్సును జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎల్లయ్య, రైతులు రవి, మల్లయ్య, స్వామి, భూమయ్య, కిష్టయ్య, చంద్రయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపంపిణీ

*కొడకండ్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త :*


కొడకండ్ల మండలంలోని బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేసినట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన చిలువేరు కొమురమ్మ, పండుగ వీరస్వామి ఇటీవల వివిధ సమస్యలతో ఆస్పత్రుల్లోచికిత్స పొందగా వారి కుటుంబ సభ్యులకు హాస్పటల్ బిల్లుకోసం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో సీఎం రిలీఫ్ ఫండ్‌కోసం దరఖాస్తు చేసుకోగా వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, శుక్రవారం బీఆర్ఎస్‌పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ సైదులు, పార్టీ అధ్యక్షులు మద్దెల భిక్షపతి, దుబ్బాక భాస్కర్‌రెడ్డి, ముఖ్యనాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి ఈశ్వర్, డాక్టర్ విజయ్‌కుమార్, వల్లపు అనిల్, నన్నే బోయిన సోమన్న, గాజుల ప్రవీణ్, సోమరాపు మలేష్, చిలువేరు అశోక్, గొడుగు మురళి, వల్లపు రవి, రాపోలు సోమన్న, దొంగరి సోమయ్య, దొంగరి వీరన్న, వల్లూరి సోమశేఖర్, పాక ఏల్లేష్, మొగిలి సోమన్న, కన్న బోయిన రామచంద్రు, గొడుగు ఆంజనేయులు, చిలువేరు మహేష్, యాకన్నా, తదితరులు పాల్గొన్నారు.



## సిపి ని కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పాలకుర్తి సందీప్

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్1 ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన పాలకుర్తి సందీప్ శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలంని కమీషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. కరీంనగర్ జిల్లాలో సుదీర్ఘకాలం పోలీస్ శాఖ లో పనిచేసిన రిటైర్డ్ ఏసిపి కాశయ్య కుమారుడైన సందీప్ గ్రూప్ వన్ లో ఎంపికై నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తున్నాడు. నిజామాబాద్ జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా విధుల్లో చేరిన పాలకుర్తి సందీప్, కమీషనర్ గౌష్ ఆలంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు.సీపీ గౌష్ ఆలం సందీప్‌ను అభినందించి, భవిష్యత్తులో ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు.పాలకుర్తి సందీప్ వెంట ఆయన తండ్రి, రిటైర్డ్ ఏ.సి.పి పాలకుర్తి కాశయ్య గారు కూడా ఉన్నారు. తమ కుమారుడిని అభినందించినందుకు ఏ.సి.పి కాశయ్య కమీషనర్ గౌష్ ఆలం కు కృతజ్ఞతలు తెలిపారు.



## మాదక ద్రవ్యాల వ్యసనంతో జీవితం పతనం

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

మత్తు మాదకద్రవ్యాల వ్యసనం యువత బంగారు భవిష్యత్తును సర్వ నాశనం చేస్తుందని దీంతో వ్యక్తి అభివృద్ధితో పాటు కుటుంబ అభివృద్ధి ఆగిపోతుందని ప్రముఖ సైకాలజిస్ట్,ఏపిఏ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ గాలిపల్లి అన్నారు. శుక్రవారం ప్రకృతి ఐఆర్సిఏ రెహబిలిటేషన్ సెంటర్, అడ్వాన్స్డ్ సైకాలజిస్ట్సు అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేకుర్తి లోని సాన్వి డిఫెన్స్ కాలేజీ లో జరిగిన నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో మత్తు పదార్థములకు బానిస అవడం అనేది దుర దృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎర్రం శెట్టి మునిందర్,ప్రముఖ గ్రాఫాలోజిస్ట్ బొల్లంపల్లి సత్య ప్రకాష్, ప్రకృతి ఐఆర్సిఏ ఇంచార్జి మారుతి మోహన్ రావు,కల్పన, మహేష్,సంతోష్,సైకాలజిస్ట్ లు అనురాధ,అనివేణి, శిరీష,విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




**JAYAMUKHI COLLEGE OF PHARMACY**
(Approved by PCI, Affiliated to Kakatiya University) Narsampet, Warangal
NAAC Accredited

**SPOT ADMISSION FOR B. PHARMACY & PHARM.D-2025**

The candidates desirous to seek admission under 'SPOT ADMISSION' category, shall present with all original certificates along with transfer certificate. The vacancies are to be filled with those qualified or not qualified in TSEAPCET (B) and passed in 10 + 2 examination (with group subjects as Botany, Zoology, Physics and Chemistry) are eligible for spot admissions.

**JAYAMUKHI INSITUTE OF PHARMACEUTICAL SCIENCES**
(Approved by PCI & Affiliated to JNTU-H) Narsampet, Warangal-506332

**Date of Spot Admissions: 27-10-2025**

"The candidates admitted during institutional spot admissions are to be informed that their spot admissions are subject to ratification by the Convenor, TSEAPCET (B) - 2025 Admissions"

Contact: 9908458606 , 8801805443 Sd/- Principal

# కాటారం వార్త

# ప్రజలకు రక్షణ కవచం పోలీస్

**-నేరాల నియంత్రణలో పోలీసులది కీ రోల్**

**-కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి**

**-మాదకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులతో అవగాహన ర్యాలీ**

మహదేవపూర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో కలిసి శుక్రవారం మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే వివిధ రకాల కేసులు, రోజు వారి విధులపై అదేవిధంగా ఎఫ్ఐఆర్, పిటిషన్ మేనేజ్మెంట్‌పై వివరించారు. సైబర్ మోసాల భారిన పడితే తక్షణమే 1930, డయల్ 100 నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఎస్సై తమాషా రెడ్డి మాట్లాడుతూ..నేరాల నియంత్రణలో పోలీసులది కీరోల్ అని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ ఎలాంటి విషయాలలో నైనా పోలీసులు రక్షణ కవచంల ప్రజల పక్షాన నిలబడతారని అన్నారు. మాదక ద్రవ్యాలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## శాంతి భద్రతలో పోలీసులది కీలక పాత్ర

**-మహదేవపూర్‌లో ఓపెన్ హౌస్ నిర్వహణ**

**-సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి**

**-మహదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్**

మహదేవపూర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలకేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌లో మహాదేవపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎస్సై కే.పవన్ కుమార్ ఓపెన్ హౌస్ నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాలలో శుక్రవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు పోలీసుల విధి నిర్వహణలో నమోదయ్యే కేసులు, రికార్డులు, డయల్ 100, ప్రాముఖ్యత అదేవిధంగా సైబర్ నేరాలు జరిగినప్పుడు విద్యార్థులు 1930 అనే నెంబర్‌కు సంప్రదించాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ..విధి నిర్వహణలో పోలీసులది అత్యంత కీలక పాత్ర అని అన్నారు. విద్యార్థులు సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 సాయి శశాంక్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో కోర్టుకు హాజరుకాని వ్యక్తికి రిమాండ్ విధింపు

మహదేవపూర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో దూదేకులపల్లి గ్రామానికి చెందిన బిలుగు రాజయ్య అనే వ్యక్తిపై గతంలో గంజాయి కేసు నమోదు కాగా, అట్టి కేసుకు సంబంధించి కోర్టుకు సకాలంలో హాజరు కాకపోవడంతో భూపాలపల్లి జిల్లా జడ్జి నాన్ బెయిలబుల్ వారంటీ జారీ చేశారు. ఈమేరకు శుక్రవారం కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు రాజయ్యను భూపాలపల్లి కోర్టులో హాజరు పర్చగా అతనికి జడ్జి రిమాండ్ విధిస్తూ పరకాల సబ్ జైలుకు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈసందర్భంగా కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదై ఉంటే అట్టి కేసులకు సకాలంలో హాజరు కానీ వారిపై కోర్టు ఉత్తర్వుల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

## త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ**

**-పంకెనలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ఆకస్మిక తనిఖీ**

మహదేవపూర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేశారు. పంకెన గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. అంతకముందు లెంకలగడ్డ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వారి వెంట పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, పిఆర్ డిఈ సాయిలు, ఎంపీడిఓ ప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పీటర్ పాల్ తదితరులు ఉన్నారు.

## రైతులు దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, అక్టోబర్24, ప్రభాతవార్త



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్తి రైతు సూచనలను తెలిపే గోడ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులకు పాలు సూచనలు చేశారు. రాష్ట్రమంతా ఈ నెల చివరి వారంలో పత్తి కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పత్తి రైతులు పత్తిని అమ్ముకోవడానికి సెంటర్లకు వెళ్లే ముందుగానే కపాస్ కిసాన్ అప్లికేషన్ని డౌన్లోడ్ చేసుకుని, స్లాట్ బుక్ చేసుకొని పత్తిని ఇష్టమైన మిల్లుకు విక్రయించడానికి సౌలభ్యంగా ఉందన్నారు. ఆధార్ లింక్ తోనే డబ్బులు రైతు ఖాతాలో జమవుతాయని తెలిపారు. రైతులందరూ ముందుగానే ఆధార్ కార్డును కావలసిన బ్యాంకుకు లింకు చేసుకోవాలన్నారు. దళారుల వద్ద పత్తిని రైతులు ఎట్టి పరిస్థితిలో అమ్మ రాదని తెలిపారు. పత్తికి మద్దతు ధర 202526 ఆర్థిక సంవత్సరంలో ఒక్క క్వింటాల్ కు ధర రూ.8110 నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంవత్సరం సక్రమంగా పత్తి కొనుగోలు జరిగేలాగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ మహమ్మద్ లా షరీఫ్ తదితరులు ఉన్నారు.

## రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ

అక్టోబర్ 24 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)

గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ మడికొండలో శ్రీ రాజరాజేశ్వర గార్డెన్స్ నందు పోలీసుల అమర వీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగారక్తదానంశిబిరానికి, మడికొండ పోలీస్ స్టేషన్, ఎస్. హెచ్. ఓ, పుల్యాల. కిషన్‌ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన టేకులగూడెం స్థానిక యువత, సామాజిక కార్యకర్తలు, రక్తం దానం చేసి సర్టిఫికెట్‌అందుకున్నారు. ఎస్. హెచ్. ఓ, పుల్యాల. కిషన్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం కేవలం ఒక సహాయం కాదు. అది ఒక ప్రాణాన్ని నిలబెట్టడం. మనుషుల జీవితాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఒక రక్తపు చుక్క ఎంతోవిలువైనదైపోతుంది. అటువంటి అపూర్వమైన తమ జీవితాన్ని రక్తదాన సేవ గొప్పది, రక్తం కృత్రిమంగా తయారు చేయలేమని, ప్రమాదాల్లో, ఇతర సమయాల్లో రక్తకోల్పోయిన వారికి వారి గ్రూపు రక్తం ఎక్కిస్తేనే ప్రాణాలునిలుస్తాయన్నారు. రక్త దానం చేసిన వారుప్రాణదాతలవుతారన్నారు, అన్నారు. ఈ పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం మెగా రక్తదాన శిబిరంలో సందర్భంగా టేకులగూడెంకు చెందిన యువత, యువకులు మాతంగి. సునీల్, మాతంగి. మహిపాల్, మాతంగి. సురేష్, కట్కూరి. క్రిస్టఫర్, మాతంగి. సందీప్, సాగర్, మహేష్, మాచర్ల. కార్తీక్, పవన్, విల్సన్, విన్ను, కుమారస్వామి, జెడ్సన్, గడ్డం. జూవాకర్, పోలేపాక. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**-గ్రామ శాఖ అధ్యక్షునిగా పెరుగు శ్రీకాంత్**

కాటారం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఇబ్రహీంపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీని వేసినట్లు తెలిపారు. అధ్యక్షునిగా పెరుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కొత్తపెల్లి రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా మంతెన నరేష్, సయ్యద్ సబీర్, కార్యదర్శిగా ఎండి.లియాఖత్, కోశాధికారిగా మంతెన ఆకాష్, అధికార ప్రతినిధిగా సిద్ధం గణేష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా బొడ్డు శంకర్‌ని యమిస్తున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, దబ్బెట స్వామి, జాగిరి రాజబాబు, దబ్బెట రాజేష్, షేక్ షఫీ, మహమ్మద్ చాంద్, మోహిత్ఖాన్, మేడిపల్లి కిరణ్, బోనగిరి శ్రీకాంత్, సయ్యద్ అలీమ్, నాగుల మహేష్, తోటపల్లి సంపత్, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే దొంతిల మధ్యల కుదిరిన సయోధ్య

## -సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్న నర్సంపేట డివిజన్ ప్రజలు

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సుమారు రెండు సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సఖ్యతగా ఉండటం లేదనే వాదనలు ఉన్నాయి. కాగా ఇటీవల దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ మృతిచెందడంతో దొంతిని పరామర్శించడానికి రేవంత్‌రెడ్డి స్వయంగా వరంగల్‌కు వచ్చి దొంతిని పరామర్శించి వెళ్లారు. ఆవెంటనే దొంతి కుమారుడు అభియుక్తరెడ్డి హైదరాబాద్‌కు పోయి స్వయంగా ముఖ్యమంత్రిని కలిసి వచ్చారు. దీంతో నర్సంపేట ప్రజలకు కొంత ఊరట కలిగింది. శుక్రవారం దొంతి మాధవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువడంతో ఎట్టకేలకు మాధవరెడ్డికి ముఖ్యమంత్రికి మధ్య సయోధ్య కుదిరినట్లే అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ బేటీతో అటు పార్టీ శ్రేణుల్లోనూ ఇటు నియోజకవర్గ ప్రజల్లోను ఆనందం వ్యక్తం అవుతుంది. శుక్రవారం రోజున పంజాబ్ రాష్ట్ర మంత్రులు సంజీవ్ ఆరోరా, గుర్మిత్‌సింగ్‌కుడియన్ ముఖ్యమంత్రిని కలిసి గురుపురబ్ ఉత్సవానికి పంజాబ్ రావాలని ఆహ్వానించిన సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి సైతం అక్కడే ముఖ్యమంత్రితో ఉన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది.

# గ్రూప్ ఆన్‌లైన్ చేయాలంటే రూ.పదివేలు ఇచ్చుకోవాలా..!

## -నర్సంపేట మెప్మాలో ఆగని అవినీతి

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త

డ్వాక్రా మహిళలతో పాటు పట్టణాలలో వికలాంగులను ఆర్థికంగా బలోపేతం చేడానికి మెప్మా ఆధ్వర్యంలో సంఘాలను ఏర్పాటు చేస్తూ రుణాలు మంజూరి చేస్తున్నారు. ఈక్రమంలో నర్సంపేట శాంతి సమాఖ్యలో కొన్ని వికలాంగుల గ్రూపులు సైతం ఉన్నాయి. కాగా పట్టణంలోని వల్లభ్‌నగర్‌కు చెందిన కొంత మంది సహస్ర(విపిహెచ్) సంఘాన్ని 9మందితో డిసెంబర్ 2024న ఏర్పాటు చేసుకున్నారు. కాగా వీరు బ్యాంకులో ఖాతా తెరిచారు. ఇట్టి సంఘాన్ని శాంతి పట్టణ సమాఖ్యలో కంప్యూటర్ ఆపరేటర్ ఆన్‌లైన్ చేయడానికి పది నెలల నుంచి తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు సంఘ సభ్యులు ఆరోపించారు. తమ సంఘాన్ని ఆన్‌లైన్ చేయాలని ఎన్ని సార్లు అడిగిన వేరే పని ఉందని ఉదయం కలిస్తే మధ్యాహ్నం రమ్మంటూ మధ్యాహ్నం పోతే రేపు రమ్మంటూ ఇలా కాలం వెల్లదీస్తున్నారని సంఘం అధ్యక్షులు పొన్నం మురళి కార్యదర్శి బాషపాక వనరాజులు ఆరోపించారు. కాగా సంఘం ఆన్‌లైన్ చేయాలంటే మెప్మా ఏడీఎంపి ఎస్‌కె.వహిదా రూ.10వేలు అడుగుతుందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వని కారణంగానే ఆపరేటర్ గొల్ల సతీష్ ఆన్‌లైన్ చేయడం లేదని ఇప్పటికైనా తమ గ్రూప్‌ను ఆన్‌లైన్ చేయాలని అదేవిధంగా ఏడీఎంసీ వహీదా తమ గ్రూప్‌కు జరిగిన అన్యాయాన్ని అరికట్టి మాకు న్యాయం చేయాలని కోరారు.

# కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన

నెక్కొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని చంద్రుగొండ గ్రామంలో కపాస్ కిసాన్ యాప్ ద్వారా సీసీఐ సెంటర్ లలోప్రత్తి పంట అమ్మకం కు సంబంధించి రైతులు తమ వివరాల నమోదు అమ్ముకొనే తేదీ, పరిమాణం,మొబైల్ నెంబర్ సరిచేసుకోవటం, నాణ్యమైన పత్తిని అమ్ముకోవడం గూర్చి ఎంఏవో నెక్కొండ తి. నాగరాజు, ఏఈవో నవీన్‌లు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులకు సీసీఐ సెంటర్ ల రద్దీ తగ్గి కొనుగోళ్లు త్వరగా పూర్తి కాబడునని, ఈ యాప్ ద్వారా రైతులు పూర్వపు వరంగల్ జిల్లాలో తమకు దగ్గరలోని సీసీఐ సెంటర్ లలో ప్రత్తి నీ అమ్ముకోవచ్చు, రైతులు ఓటీపీ ద్వారా తమ పంటను అమ్ముకోవచ్చు, మండలంలో ప్రతి గ్రామపంచాయతీ నందు ప్రస్తుత వానాకాలంలో ప్రత్తి పంట సాగు చేసిన రైతుల సాగు వివరాలు, మొబైల్ నెంబర్ తో సహా వివరాల కాపీ నీ ప్రదర్శించారు. రైతులు వారి యొక్క మొబైల్ నెంబర్ గాని, పంట సాగు విస్తీర్ణం కు సంబంధించి ఏమైనా తప్పుగా ఉంటే సంబంధిత ఏఈవో ద్వారా సరిచేసుకోవాలన్నారు.

# విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

నెక్కొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని నెక్కొండల మండల విద్యాధికారి భూక్యా రవికుమార్ అన్నారు. శుక్రవారం నెక్కొండ మండలంలోని నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 9 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్, వక్తృత్వ, డ్రాయింగ్ విభాగంలో పోటీలు నెక్కొండ హైస్కూల్లో నిర్వహించారు. ఈ పోటీలలో జనరల్ నాలెడ్జ్ విభాగంలో ప్రథమ బహుమతి ఎంఆర్‌పిఎస్ నెక్కొండ పాఠశాలకు చెందిన డి శ్రావణి,వ్రక్తృత్వ విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎంపీపీ ఎస్ నెక్కొండ పాఠశాలకు చెందిన ముహమ్మద్ సన ఈ.వెన్నెల,డ్రాయింగ్ విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎంపీపీ ఎస్ నెక్కొండ పాఠశాలకు చెందిన మహమ్మద్ సన, డి సారిక లు గెలుచుకున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నెక్కొండల మండల విద్యాధికారి భూక్యా రవికుమార్,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం.రంగారావు, కాంప్లెక్స్ సెక్రెటరీ బి. జాన్ నాయక్, మెమంటో శిల్డులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కూడా ఇదే విధంగా ప్రతిభ కనబరిచి నెక్కొండ మండలానికి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీ. జాన్ నాయక్, ఏపీసీ చైర్మన్ బి వినోద, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్, బద్రు, రాజేందర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

చెన్నారావుపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని యువభారత్ సూపరెంటెంట్ భారత్ దేవిలాల్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెన్నారావుపేట్ నర్సంపేట, ఖానాపూర్ మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు, ఆయా మండలాల యువజన సంఘాలు జయముకి ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీలో గత రెండు రోజులు కీడా పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు ఆడడం వల్ల మేధాశక్తిని పెంచుకోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, ఆరోగ్యానికి ఎంతో దోహదపడతుందన్నారు. కబడ్డీ బాయ్స్ అశోక్‌నగర్ యూత్ అసోసియేషన్, టగ్ ఆఫర్, అథ్లెటిక్స్ షటిల్ రన్నింగ్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్ మెడల్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో , జయముకి ఇన్స్టిట్యూట్ టెక్నాలజికల్ సైన్స్ డీన్ అకాడమిక్ డా. హమీద్ భాష, ట్రెజరర్ శంకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వెంగళరావు, వేర్ ఆర్ యు భారత్ వాలంటరీ వెల్లండ సురేష్, గాలి బిక్షపతి, చెన్నారావుపేట, నర్సంపేట్, ఖానాపూర్, యువజన సంఘాలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

నెక్కొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెండ్లి జన్నయ్య మాజీ వార్డ్ సభ్యులు నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ చేరారు. వీరికి పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత పది సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు అన్నారు కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుడియా తిరుమల్ మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, కెవి సుబ్బారెడ్డి పోలిశెట్టి భానుప్రకాష్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్, సాయిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఒరుగంటి రాములు, మాజీ ఎంపిటిసి శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ బిక్ష, నాయకులు పెండ్లి రవి, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేయూ అంతర్ కళాశాలల క్రీడలు అట్టహాసంగా ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :




కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల రెండవ దఫా క్రీడలు కాకతీయ యూనివర్సిటీ మైదానంలో అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ. కే.ప్రతాపరెడ్డి, ప్రొ.మనోహర్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య పాల్గొన్నారు. ఈ క్రీడలు మూడు రోజులపాటు ఐదు క్రీడలలో సాఫ్ట్ బల్, బాల్ బ్యాడ్మింటన్, ఖోఖో, హ్యాండ్‌బాల్, ఈనెల 25 శనివారం రోజున ఉదయం 5గంటలకు క్రాస్ కంట్రీ జరుగుతుందని,ఇందులో దాదాపు 500మంది కాకతీయ పరిధిలోని కళాశాలల క్రీడాకారులు పాల్గొంటారని, క్రీడలతోపాటు కాకతీయ యూనివర్సిటీ జట్టు ఎంపిక జరుగుతుందని ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ ఎస్ కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడిన కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ బాధ్యులు వి సీ ముందు యూనివర్సిటీ క్రీడల అభివృద్ధికి సంబంధించి కొన్ని ప్రతిపాదనలు ఉంచారు. దీనికి స్పందిస్తూ వీసీ కాకతీయ యూనివర్సిటీ క్రీడల అభివృద్ధికి అన్నివేళలా తాను తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.

JAYAMUKHI COLLEGE OF PHARMACY
(Approved by PCI & Affiliated to KU) Narsampet, Warangal-506332
NAAC Accredited

ADMISSION NOTIFICATION FOR B-CATEGORY SEATS

| | | | | | |
|---|---|---|---|---|---|
| B. Pharmacy | 30 | Pharm.D | 9 | M. Pharmacy | Pharmaceutics 4<br>Pharmacology 4 |

JAYAMUKHI INSITUTE OF PHARMACEUTICAL SCIENCES
(Approved by PCI & Affiliated to JNTU-H) Narsampet, Warangal-506332

| | | | |
|---|---|---|---|
| B. Pharmacy | 18 | M. Pharmacy | Pharmaceutics 4<br>PMRA 4 |

Eligible candidates may obtain application form from the college office and submit with all supporting documents on or before 10-11-2025.

Note: Admission will be made as per the guidelines issued by Govt. of Telangana State from time to time

Date: 25-10-2025 Sd/- Principal
Contact: 9908458606

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో జోరుగా ప్రచారం

**బిజెపికి బ్రహ్మరథం పడుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు...**

**ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాజీ రాజ్యసభా సభ్యులు , జాతీయ కార్యవర్గ సభ్యులు ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జి గరికపాటి మోహన్ రావు, బిజెపి అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి గడప గడప కు ప్రచారం చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పథకాలను ఎర్రగడ్డ ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచారంలో భాగంగా ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కచ్చితంగా భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ కు తట్టెడు మట్టి పోసి అభివృద్ధి చేసే పని కూడా చేయలేకపోయిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ఏమని చెప్పి ప్రచారం చేయాలో అయోమయం పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు.ఎక్కడ చూసినా కాంగ్రెస్ అభ్యర్థి యొక్క అరాచకాలు మాత్రమే ప్రజలకు కనిపిస్తున్నాయని అన్నారు.జూబ్లీహిల్స్ అంటే అద్దాల మేడలు కాదు అందుకు భిన్నంగా అంద వికారంగా ఉందని అన్నారు ఎక్కడ చూసినా డ్రైనేజీ వ్యవస్థ లోపాలతో సిమెంట్ రోడ్లో విచ్చిన్నంతో త్రాగునీటి సమస్యలతో మురికి గుంటలతో అంద వికారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉందని అన్నారు . జూబ్లీహిల్స్ యొక్క అభివృద్ధికి తోడ్పడాలని నియోజకవర్గ ప్రజలు ఓటు వేసి బిజెపి అభ్యర్థి అయిన లంకాల దీపక్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఎర్రగడ్డ డివిజన్లో కనీస డ్రైనేజీ వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కమిషనర్లతో నియోజకవర్గం పట్టించు కోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దయచేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలారా గతంలో టిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారు.ఒక్కసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి మా యొక్క అభివృద్ధి ఏంటిదో జూబ్లీహిల్స్ నియోజక వర్గ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వానికి మేముఅభివృద్ధి చేసి చూపెడతాం అని అన్నారు.రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం లేకపోయినా కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఏ రోజు కూడా లోటుగా లేదని అన్నారు.గడచిన పది సంవత్సరాలలో 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన ఘనత కేంద్రంలో నరేంద్ర మోడీ అని అన్నారు.ఒక్కసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అవకాశం ఇవ్వండని భారతీయ జనతా పార్టీ యొక్క అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులు పదాధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి సీతక్క.

**రహదారుల అభివృద్ధికి రూ.74.43 కోట్ల నిధుల మంజూరు.**

**కొత్త రహదారులతో పల్లెల ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందనను మంత్రి సీతక్క.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా సహా పలు జిల్లాల్లో గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఈ దఫా మొత్తం రూ.74.43 కోట్ల నిధులతో 32 కొత్త రహదారుల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ రహదారులు పల్లె ప్రజల జీవితాల్లో కీలకమైన పాత్ర పోషిస్తాయని, కొత్త రహదారుల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని పేర్కొన్నారు. పల్లెల మధ్య అనుసంధానం పెరిగి, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు తరలించగలరని, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు వంటి వర్గాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని ఆమె తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత అభివృద్ధి మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి పల్లె అభివృద్ధి చెందేలా, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రహదారులు, తాగునీరు, విద్యుత్, గృహ నిర్మాణం, సంక్షేమ పథకాలు.. ప్రతి రంగంలో ప్రభుత్వం ప్రజల అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ములుగు జిల్లాలోని గిరిజన ఆదివాసి ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, అక్కడి పల్లెలు కూడా అభివృద్ధి పథంలో దూసుకు పోవాలన్న దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. కొత్త రహదారుల నిర్మాణం ద్వారా పల్లెల మధ్య రవాణా సౌకర్యం మాత్రమే కాకుండా పర్యాటక అవకాశాలు కూడా పెరుగుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ రూ.74.43 కోట్ల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కొత్త దశకు చేరుతుంది. రహదారులు మాత్రమే కాదు, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలే మారిపోతాయి. మరింత అభివృద్ధి పల్లెల తలుపు తడుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# జిల్లా కేంద్రంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ.

**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా భారీ క్యాండిల్ ర్యాలీ చేపట్టిన పోలీసులు.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఆదేశాలతో జిల్లా కేంద్రం అయిన ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, ములుగు ప్రజలు, యువత సమన్వయంతో శుక్రవారం సాయంత్రం 6:30 నిమిషాలకు ములుగు ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించ బడింది. ఈ ర్యాలీ ములుగు పట్టణం లోని పాత పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించి ప్రభుత్వ ఆస్పత్రి, చౌరస్తా వరకు వెళ్ళి తిరిగి పాత పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.కార్యక్రమానికి డీఎస్పీ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత తెలంగాణలో ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు ఇవన్నీ ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే అని అన్నారు.ర్యాలీ మొత్తం జోహార్ జోహార్ అమరవీరులకీ అంటూ నినాదాలతో సాగి పాత పోలీస్ స్టేషన్ వద్ద ముగిసింది.జిల్లా ఎస్పీ ఆదేశాలతోతాడ్వాయి మండకేంద్రంలో కూడా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ర్యాలీ నిర్వహణ చేపట్టారు. ఈ ర్యాలీలో స్థానిక యువత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు సిఐ సురేష్, ఆర్ఐ లు స్వామి, సంతోష్ తిరుపతి, ములుగు ఎస్సైఎ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





# ములుగు వార్త

## యువతలోని కళా నైపుణ్యాల ప్రదర్శనకు ఆహ్వానం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా స్థాయిలో 202526 సం,, నకు యువజన పోటీల నిర్వహ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల ప్రకారం, జిల్లా కలెక్టర్,ఛైర్మన్, జిల్లా క్రీడల అధికారి, ములుగు జిల్లా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము గ్రామీణ మారుమూల ప్రాంతాలలోని 15 సంవత్సరముల వయస్సు నుండి 29 సంవత్సరముల మధ్య వయస్సు కలిగిన యువతలోని కళా నైపుణ్యాలను, సాహిత్య పాటలను వెలికి తీసి ప్రోత్సహించుటకురెండు అంశాలలో యువతకు పోటీలు నిర్వహించడం జరుగుతుంది.జిల్లా స్థాయిలో యువతి యువకులకు పోటీలను నిర్వహించి, ఈ పోటీలలో ప్రథమ విజేతలుగా నిలచిన అభ్యర్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలచిన వారిని జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుంది.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడు అంశాలుపోటీ అంశాలు:1. ఇన్నోవేషన్ (సైన్స్ మేళా ప్రదర్శన)" అనే థీమ్‌తో నేపథ్య పోటీలు.2. సంస్కృతి భాగం:1) జానపద నృత్యం(సమూహం).2) జానపద గీతం (సమూహం) (గరిష్ఠంగా 10 మంది సభ్యులు బాలురు, బాలికలు, ముందే రికార్డ్ చేయబడిన సంగీతం (టేప్,క్యాసెట్ మొదలైనవి) అనుమతించబడవు .3. జీవన నైపుణ్యాల భాగం:1.కవిత్వ రచన.2.కథా రచన.3. పెయింటింగ్.ములుగు జిల్లా పరిధిలో, ఆసక్తి గల కళాకారులు యువతి, యువకులు హిందీ లేదా ఇంగ్లీష్ లలో పై పోటీలలో పాల్గొనవలసినదిగా సింగ్, జిల్లా యువజన క్రీడల అధికారి య.సర్దార్ సింగ్ కోరారు.జిల్లా స్థాయి యువజన పోటీలను అక్టోబర్ 28 న ఉదయం 9.00 గంటలకు గిరిజనభవనం,ములుగు నందు నిర్వహించుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 2 పాస్ ఫోటోలు, వయస్సు ధృవీకరణ పత్రము, పదవ తరగతి మెమో, ఆధార్ కార్డ్ జిరాక్స్ లను తీసుకొని రావాలని,ఇతర వివరములకు జిల్లా యువజన కార్యాలయము ములుగు జిల్లా సెల్: 7330326241 ను సంప్రదించగలరని జిల్లా యువజన క్రీడల అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**పసర చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ**

**సి.ఐ. పత్తిపాక దయాకర్**



**గోవిందరావుపేట ప్రభాతవార** ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శుక్రవారం సాయంత్రం పసర చౌరస్తాలో సి.ఐ. పత్తిపాక దయాకర్ ఆధ్వర్యంలో, పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణకు విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, పసర సి. ఐ. అన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పసర పోలీస్ స్టేషన్ వీధి నుంచి, 163 వ జాతీయ రహదారి తాడువాయి రోడ్డు మీదుగా , పసర చౌరస్తా కూడలిలో ర్యాలీ నిర్వహించి, ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని, అమరవీరులకు జోహార్లు, అంటూ వారి త్యాగాలను గుర్తుచేసుకొని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఐ. నాగరాజు, ఎస్. ఐ.ఐర్రయ్య, ఎస్. ఐ.ఆంజనేయులు, ఏ.ఎస్.ఐ. కాంతారావు, పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# శిథిల వ్యవస్థలో ఉన్న వాటర్ ట్యాంక్

ఎప్పటికైనా ప్రమాదమే.




**గోవిందరావుపేట ప్రభాతవార్త** శుక్రవారం పసర నాగారం గ్రామపంచాయతీ ఆనాటి సర్పంచ్ వాసం సమ్మయ్య ఆధ్వర్యంలో1991వ సంవత్సరం లో త్రాగునీరు ట్యాంక్ పనులు ప్రారంభించారు. ప్రారంభించిన నాటినుండి 1994 మార్చి నెలలో ట్యాంకు పనులు పూర్తి చేశారు. గ్రామంలో మొట్టమొదటిగా గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్న, ఒక లక్ష 50 వేల లీటర్ల సామర్థం తో, కలిగిన ట్యాంక్ సుమారుగా (900) వందల కుటుంబాలకు ఈ ట్యాంకు ద్వారా త్రాగునీరు అందిస్తున్నారు. అయితే ఈ ట్యాంక్ పిల్లర్లు శిథిల వ్యవస్థలో ఉండడంతో, ప్రమాదకరంగా తయారైంది. ఈ ట్యాంక్ కాలపరిమితి అయి పోవడంతో, గత రెండు సంవత్సరాల గా గ్రామపంచాయతీ సెక్రటరీ, ఈ ట్యాంక్ పరిస్థితిని పర్యవేక్షించి, పిల్లర్లను చూసి, ఏ సమయమైనా, ట్యాంక్ కూలే పరిస్థితి కనబడుతుందని, ప్రమాదం జరిగే సందర్భం ఉందని, త్రాగు నీరును పూర్తిస్థాయిలో నింప




కుండా, సిబ్బంది సహాయంతో సగం ట్యాంక్ పట్టేలాగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రజలకు త్రాగునీరు సమస్య ఇబ్బంది కలగకుండా ఈ విధంగా ప్రతి ఇంటికి త్రాగునీరు పంపిణీ చేయడం జరుగుతుందని పంచాయతీ సెక్రటరీ శరత్ బాబు తెలిపారు.

**కంచర్ల కృష్ణ ప్రసాద్ పసర నాగారం గ్రామ నివాసి**

గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న ట్యాంక్ గత 30 సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగింది. పిల్లర్లు పూర్తిస్థాయిలో శిథిల అవస్థలోకి చేరినాయి. ఈ ట్యాంక్ ఇప్పటికైనా కూలే స్థితిలో ఉందని, ప్రమాదకరంగా తయారైందని, ఈ ట్యాంక్ ప్రమాదమేనని, ఈ ట్యాంక్ మొత్తం తీసివేయాలన్నారు. ఈ స్థానంలో ప్రభుత్వం వెంటనే కొత్త త్రాగు నీరు ట్యాంక్ మంజూరు చేయాలని, ప్రజలకు త్రాగునీరు సమస్య ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.




## గిరిజన నిరుద్యోగులు డిజిటల్ ప్లాట్ పామ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**పివో చిత్రా మిశ్రా ఐఎఎస్**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 24:** తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వారు ఏర్పాటు చేసిన డిజిటల్ ప్లాట్ ఫామ్ డీట్ .తెలంగాణ. గౌట్ ఇన్ వెబ్సైటును గిరిజన నిరుద్యోగ యువతీ యువ కులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా ఐఎఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వెబ్సైట్ నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే పరిశ్రమలకు ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు పైన తెలిపిన వెబ్సైట్లో తమ పేర్లు నమోదు చేసుకున్నట్లయితే వారి యొక్క విద్యార్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. యువతీ యువకులు తమ విద్యార్హత పత్రాలు జిరాక్స్ లో తీసుకొని ఐటీడీఏ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోగలరని పూర్తి వివరాలకు ఐటిడిఏ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం

## వ్యాసరచన పోటీలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా, ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్, ఆదేశాల మేరకు, ములుగు డీఎస్పీ రవీందర్, పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూనే, నేటి సమాజానికి పెను సవాలుగా మారిన మత్తు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) ముప్పుపై విద్యార్థులలో అవగాహన పెంచడం ఈకార్యక్రమంముఖ్యోద్దేశం.వ్యాసరచన పోటీ అంశం: శ్రీడ్రగ్స్ ముప్పు - దాని నివారణలో పోలీసుల పాత్ర గురించి పోటీలో పాల్గొన్న విద్యార్థులు డ్రగ్స్ వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను విశ్లేషించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులు పడుతున్న శ్రమను, గట్టి చర్యలను తమ వ్యాసాలలో వివరించారు. ఈ పోటీ, యువతలో డ్రగ్స్ సమస్య పట్ల తీవ్రమైన సామాజిక స్పృహను పెంచింది.ముఖ్య అతిథుల సందేశాలు అవగాహన సదస్సులో భాగంగా, పోలీసు అధికారులు విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రధాన సూచనలు మరియు సందేశాలు చేయటం జరిగింది.డ్రగ్స్ వలన హాని,శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది.ఇది బంగారు భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుంది. ఒక్కసారి ఈ మాయలో పడితే బయటపడడం చాలా కష్టం అని పోలీసు అధికారులు చెప్పడం జరిగింది.డ్రగ్స్ కేవలం వ్యక్తికే కాదు, వారి కుటుంబాలకు మరియు సమాజంలో నేరాలపెరుగుదలకు కారణమవుతుందని ఇందులో విద్యార్థుల పాత్ర కీలకండ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటులో నేటి విద్యార్థులదే కీలక



పాత్ర.ప్రతి విద్యార్థి తమ విద్యార్థి దశ నుంచే మత్తు మాదక ద్రవ్యాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.మిత్రులు లేదా ఇతరుల ప్రభావంతో వాటికి బానిసలు కాకుండా, ధైర్యంగా ఖినోఖి చెప్పడం నేర్చుకోవాలనీ పోలీసుల సహకారండ్రగ్స్ సరఫరాను అరికట్టడంలో, నేరస్థులను పట్టుకోవడంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారాని,డ్రగ్స్ గురించిన సమాచారం తెలిస్తే, వెంటనే పోలీసులకు తెలియజేయాలని, తద్వారా సమాజానికి తమ వంతు సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. మత్తుకు దూరంగా ఉంటేనే, మన దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది" అని అధికారులు పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి, విద్యార్థులలో ఉత్తేజం నింపారు. ఈ కార్యక్రమం పసర పోలీస్ స్టేషన్ యొక్క సామాజిక బాధ్యతను, ప్రజల్లో ముఖ్యంగా యువతలో అవగాహన పెంచాలనే సంకల్పాన్ని చాటి చెప్పింది.

## అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్

**ప్రభాతవార్త ఏ టు నాగారం అక్టోబర్ 24:**



పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్లో పోలీసులు విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వ హించారు. ఏటూరు నాగారం లోని జూనియర్ కాలేజీ డిగ్రీ కళాశాల మరియు కస్తూర్బా కాలేజీ చెందిన విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్య క్రమంలో భాగంగా రిసెప్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, లాకప్, కంప్యూటర్ రూమ్, స్టేషన్ రైటర్ రూమ్, డయల్ 100, జూబీనీ సెట్స్ పనితీరు మరియు కమాండ్ కంట్రోల్ రూమ్స్ గురించి వివరించారు. అదేవిధంగా పోలీసుల విధులు, అధికారాలు మరియు పోలీస్ స్టేషన్ యొక్క పనితీరు తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థుల సందేహాలకు వివరణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఎస్సైలు ఎన్ రాజ్ కుమార్ మరియు బి నరేష్, కానిస్టేబుల్స్ హరీష్, మహిళ కానిస్టేబుల్స్ కృష్ణవేణి మరియు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అమరులను స్మరిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం సీఐ శ్రీనివాస్**

**ప్రభాత వార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 24:** పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఏటూర్ నాగారం సిఐ శ్రీనివాస్ అన్నారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసులు వై జంక్షన్ నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరులను స్మరిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామని, ప్రజా సేవలోఅసురులు బాసిన అమరులను స్మరిస్తూ, వారి త్యాగాలు వెలకట్టలేని అని సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్ ,నరేష్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి.

**ములుగుజిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భూక్య జంపన్న**

**ములుగు ప్రభాతవార్త** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బోరబండ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునిత గోపీనాథ్ ని గెలిపించాలని, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య జంపన్న అన్నారు. ప్రచారంలో భాగంగా జంపన్న మాట్లాడుతు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమైన్నాయి అన్ని జూబ్లీహిల్స్ ప్రజలతో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఓటు వేయమని ఎలా అడుగుతుంది, ఓటు వేయండి అన్ని వచ్చిన వాళ్ళను నిలదియండి అన్ని అన్నారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మాగంటి సునీతమ్మ ని ఏదేవా చేసి మాట్లాడడమేన మీ పాలన అన్ని అన్నారు.మాగంటి సునీత గోపీనాథ్ ని అత్యధిక మెజారిటీతో గెల్పించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 22 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పింఛన్లు ఎందుకు పెంచలేదో, మహిళల తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదు,విద్యార్థినులకు స్కూటీలు ఎందుకు ఇవ్వడం లేదు, అన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత హామీల గురుంచి వివరిస్తు ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదియండి అన్ని, ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. అలాగే బుల్డోజ్వారు పాలన కావాలా"భవననిర్మాణ పాలన కావాలా "కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకా పాలన నుండి ప్రజలకు



విముక్తి కావాలంటే బిఆర్ఎస్ పార్టీ మాగంటి సునీత కిఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ బోరబండ నియోజకవర్గ ప్రజలను కోరిన భూక్య జంపన్న కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్, మలిదశ ఉద్యమకారుడు అజ్మీర సురేష్ , మాజీ ఎంపిటీసీ లకావత్ చందులాల్ , మాజీ ఎంపిటిసి రామ్ చందర్ , మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ ,బాధవత్ రాజ్ కుమార్ , గుండారపు రాజు, బి ఆర్ ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పాలన డీలా పట్టుకొమ్మలు విరిచేశారు

( పరకాల ప్రభాత వార్త )

పల్లె సీమలే పట్టుకొమ్మలు అన్నది నాటి మాట. ప్రస్తుతం అది డీలా పడిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయనే ఆశావాహులకు నిరాశ ఎదురయింది. బీసి రిజర్వేషన్ ల రూపంలో స్థానిక ఎన్నికలకు కోర్టు ఉత్తర్వులు శాపంగా మారాయి. త్వరలో ఎన్నికలు పూర్తి అయి గాడిన పడుతుందని అనుకున్న గ్రామ పాలనకు ఆటంకం ఏర్పడింది. పాలన వ్యవస్థ లేక గ్రామాలు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రతిపక్షాలు విమర్శల వర్షం కురిపిస్తున్న రాష్ట్ర పాలకులకు చినుకు మీద పడ్డట్టు కూడా అనిపించడం లేదని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అసలే సీజన్ వ్యాధులు పల్లె ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. నిధుల లేమితో పల్లెల్లో పారిశుద్ధ్యం వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రత్యేక అధికారులు పల్లె



ప్రాంతాలపై దృష్టి సారించకపోవడంతో అనేక సమస్యలు పేరుకు పోయాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలు సవ్యంగా జరిగితే సమస్యలన్నీ సమసి పోతాయని ఆకాంక్షి ంచిన పల్లె జనానికి కోర్టు ఆదేశం శరాఘాతంగా పరిణమించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సాధ్యమైనంత త్వరగా పల్లె పాలన గాడిన పడేలా చూడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## దళిత యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుని గా రత్నం శైలేందర్

పరకాల అక్టోబర్ 24 (ప్రభాత వార్త)



ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా రత్నం శైలేందర్ నియమించినట్లు అ ఖిల భారత దళిత యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిన్న రాము ఒక ప్రకటనలో తెలిపారు. పరకాల పట్టణానికి చెందిన రత్నం శైలేందర్ గత 30 సంవత్సరాల నుండి వివిధ దళిత సంఘాలలో పనిచేస్తూ దళితులను సామాజికంగా చైతన్యం కోసం పాల్పడ్డారన్నారు. రత్నం శైలేందర్ గత కొంతకాలంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీకి జిల్లా అధ్యక్షుని గా కొనసాగుతున్నారని పేర్కొన్నారు.ఆయన చేస్తున్న పలు కార్యక్రమాలను దళితులకు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు జాతీయా అ ధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా రత్నం శైలేందర్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాల దాటుతున్న ఇప్పటికి పేదవాడు మరింత పేదవాడు గానే ఉంటున్నారన్నారు. ధనికులు మాత్రం పైపైకి ఎదుగుతున్నారని అన్నారు.అంతరాలను చేదించడానికి స్వతంత్ర భారతంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల మత వర్గా లింగ వేదం లేకుండా ప్రతి భారత పౌరుడు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో విద్యా ఉద్యోగ రాజకీయ అవకాశాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ,ఒసి ఆయా కేటగిరేల వారిగా రిజర్వేషన్లు ఏర్పాటు చేసి అందరికీ సమన్యాయం చేయాలని రత్నం శైలేందర్ అన్నారు. నా సేవలను గుర్తించి నాకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిన్న రాముకి కృతజ్ఞతలు తెలిపారు.

## టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ అశోక హోటల్ ఎదురుగా పాత మున్సిపాలిటీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ వరంగల్ నగరంలో ప్రతి సంవత్సరం శీతాకాలంలో ప్రజలకు మంచి నాణ్యత గల ఉలెన్ దుస్తులను అందిస్తూ ఒక ప్రత్యేక ఆకర్షణగా మారిందని తెలిపారు. టిబెటియన్ వ్యాపారులు దశాబ్దాలుగా వరంగల్ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్నారని, వారి ఉత్పత్తులు నాణ్యత, నమ్మకం కలగలిపినవిగా ఉన్నాయని అన్నారు. అలాగే స్థానిక ప్రజలు చిన్న



వ్యాపారులను, హస్తకళాకారులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ నాయకులు బిల్ల రమణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల అక్టోబర్ 24 (ప్రభాత వార్త)

గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షి ంచాలిబీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.హైదరాబాదు నగరంలో అక్రమంగా గోమాతలను తరలిస్తున్న వాహనాన్ని ఆపే ప్రయత్నం చేసిన ప్రశాంత్ సింగ్ అనే గోరక్షకుడుని ఆవుల అక్రమ రవాణా మాఫియా తుపాకీతో కాల్చి నేరుగా చంపే ప్రయత్నం చేయగా బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ పై దాడి చేసిన వారిని చట్టప్రకారంశిక్షి ంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో హిందువులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. సోన్ సింగ్ పై దాడి వెనుక ఉన్న వారిని తక్షణమే పోలీసు యంత్రాంగం గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత్ సింగ్ లాంటి గో రక్షకులపై అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. హిందువుల వ ం న ో బ. ా ఎా ల ర ు ముడిపడినటువంటి గోవులను రక్షి ంచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. గో సంరక్షణ చట్టాలను కఠినతరం చేయాలని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వరుసగా హిందువులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి కచ్చితంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నిందితులను కఠినంగా శిక్షి ంచాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:25 10 2025 శనివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హను మకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలా వరంగల్, హను మకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు

పరకాల అక్టోబర్ 24 (ప్రభాత వార్త)



ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు చేసి అన్ని శాఖల సమన్వయంతో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని ఆదేశించారు.మండల స్థాయిలో యంపీడీఓ చైర్మన్ గా ఏపీయం కన్వీనర్ గా యంపీఓ మెడికల్ ఆఫీసర్ యంఈఓ ఐసీడీఎస్ సూపర్వైజర్ మండల సమాఖ్య అధ్యక్షులు సబ్యులుగా గ్రామ స్థాయి కమిటీలు చేపట్టిన కార్యక్రమాలు పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు చెందిన పిల్లల్లో చాలా వరకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల సరిగా లేక వ్యాధుల బారిన పడడం, ఎదుగుదల సమస్యలతో బాధపడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీయం మహేందర్ యంపీఓ గజ్జెల విమల, యంయల్ హెచ్ పి డాక్టర్ వంశీరెడ్డి , యంఈఓ యస్ రమాదేవి ,ఐసీడీఎస్ సూపర్వైజర్ రాణి , మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మన్ సుమలత , వివోఏలు

## పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ శిబిరం

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండ పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం 26 10 2025న ఉచిత ధ్యాన శిక్షణ శిబిరం మరియు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించబడుతుందని పిరమిడ్ సొసైటీ వారు ఒక పట్టణంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన జ్ఞానదాతగా శ్రీవల్లి హయత్ సీనియర్ పిరమిడ్ మాస్టర్ నిర్వాణ బీజాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధర్మవరం నుంచి విచ్చేస్తున్నారని తెలియజేశారు. ధ్యానం ప్రతి మనిషికి ఆత్మశాంతి, ఆరోగ్యం, ఆనందం ప్రసాదిస్తుంది. ఈ శిబిరం ద్వారా మనం మనస్సును శాంత పరచుకోవడం, ఆత్మజ్ఞానం పొందడం వంటి అమూల్యమైన విషయాలు తెలుసుకోగలుగుతాము అని పిరమిడ్ సొసైటీ వారు తెలియజేశారు. అందుకే వరంగల్, హనుమకొండ ప్రజలందరిని ఆహ్వానిస్తున్నాము అని అన్నారు, అందరూ పాల్గొని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిరమిడ్ సొసైటీ వారు తెలియజేశారు. స్థలం వాయుపుత్ర పిరమిడ్ సెంటర్ ములుగు రోడ్డు వరంగల్ అని తెలియజేశారు. సంప్రదించవలసిన వారు రవీంద్రరావు ఫోన్ నెంబర్ 9849119653, రామ్మూర్తి 9959881567 లను సంప్రదించవచ్చని మియపురం లత, భూక్య పద్మ, గందె కృష్ణ హనుమకొండ పిరమిడ్ సొసైటీ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు అందిస్తున్న నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ కోచింగ్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిటిడిఓ ప్రేమ కళ, ఆర్సిఓ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ పద్మిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గోరక్షకుడిపై కాల్పులు జరిపిన ఇబ్రహీంను కఠినంగా

**గోరక్ష చట్టాన్ని పక్కద్బందీగా అమలు చేయాలి**

**గోవులను సంహరించే నిందితులను**

**ఎన్ కౌంటర్ చేయాలి**

**తెలంగాణలో గన్ కల్చర్ కు చరమగీతం పాడాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**



**వరంగల్ సిటీ అక్టోబర్ 24 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో గన్ కల్చర్ ఎక్కువ అయ్యిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. ఇటీవల హైదరాబాద్ లో గోరక్షకుడిపై కాల్పులు జరిపిన ఇబ్రహీంను కఠినంగా శిక్షి ంచాలని శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారదకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 22, 2025న మెడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను ప్రశాంత్ పై ఎంఐఎం గుండాలు తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన రాష్ట్రాన్ని కుదిపేసిందని అన్నారు.. గోవులను రక్షి ంచేందుకు కృషి చేస్తున్న కార్యకర్తపై తుపాకీ కాల్పులు జరగడం హిందూ ధర్మంపై, హిందువుల మనోభావాలపై దాడిగా పరిగణిస్తున్నామని అన్నారు. చట్టాన్ని కాపాడాల్సి న కాంగ్రెస్ ప్రభుత్వమే నేరస్థులను కాపాడుతోందని అన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య రాజకీయ స్నేహబంధానికి ప్రభుత్వం ఎంఐఎం గుండాలను ఎలా ప్రోత్సహిస్తుందో, అనేదానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ రంగం, సాధారణ ప్రజలు అందరూ బెదిరింపులకు గురవుతున్నారు. ఎంఐఎం గుండాలకు లైసెన్స్ ఇచ్చిన పాలన తెలంగాణను గన్ కల్చర్ రాజ్యంగా మార్చిందని అన్నారు. గోరక్షకుడిపై కాల్పులు చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, జిల్లా నాయకులు అంబాల రాంగోపాల్ గౌడ్, దువ్వ నవీన్, వంచనగిరి రాజ్ కుమార్, జెట్లింగ్ శివప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

# పరీక్షలపట్ల ప్రత్యేక దృష్టిసారించాలి

**- సమయం వృధాచేసుకోవద్దు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



**జనగామ టౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త :**

విద్యార్థులు సమయం వృధాచేసుకోకుండా పరీక్షలపట్ల ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. శుక్రవారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ముందుగా



స్టాఫ్‌రూమ్‌లోని ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిష్టర్‌ను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను చూసి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో పలు అంశాలపై చర్చించారు. రోజుకు ఎన్నిగంటలు కష్టపడుతున్నారు, స్టడీ అవర్‌లో ఏం చదువుతున్నారు, మెనూప్రకారం భోజనం పెడుతున్నారా వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్షలకు ప్రత్యేక కార్యాచరణ పెట్టుకొని ఇప్పటినుంచే సిద్ధం కావాలని, సమయం వృధా చేయకూడదన్నారు. ఉపాధ్యాయులు కూడా పదవతరగతి విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఏ సబ్జెక్ట్‌లో ఏ విద్యార్థి వీక్‌గా ఉన్నారో ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. అవసరం ఉన్న విద్యార్థులకు పలుమార్లు రివిజన్ చేస్తూ వారు ఆయా సబ్జెక్ట్‌ల్లో రాణించేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతకోసం ప్రత్యేక చర్యలు

**వరంగల్ షీటీమ్ ఇన్స్పెక్టర్ కె. సుజాత**



**వరంగల్ క్రైం అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మహిళల రక్షణకోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ షీటీమ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత తెలిపారు. శుక్రవారం మహిళల భద్రత టీ సేఫ్ అప్ గురించి వరంగల్ లోని ధ్రువ జూనియర్ కాలేజీ విద్యార్థినిలకు షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని అన్నారు. తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. ధ్రువ జూనియర్ కాలేజీలో దాదాపు 200మంది విద్యార్థినిలతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీసేఫ్ ఆప్ ను ఉపయోగించు కోవాలని, టీసేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని అన్నారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ధ్రువ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆకుల. శ్రీనివాస్ మరియు ఆకుల సతీష్ ఉపాధ్యాయులు షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కానిస్టేబుల్ రామ్ రెడ్డి, ఉమెన్ కానిస్టేబుల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్

**వరంగల్ సిటీ అక్టోబర్ 24 ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 57, 59 డివిజన్లల్లో బల్దియా జనరల్ ఫండ్( సాధారణ నిధులు) స్టాంప్ డ్యూటీ,15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.4 కోట్ల 7 లక్షల రూపాయల అభివృద్ధి పనులను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ప్రారంభించారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి సమ్మయ్య నగర్, వికాస్ నగర్ రోడ్ నెంబర్ 16, హుడా కాలనీ, అశోక్ నగర్, వికాస్ నగర్, భవాని నగర్, ఇందిర నగర్, ఎక్సైజ్ కాలనీ, ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిసి రోడ్లు, మురికి కాలువలు (డ్రైన్ లు) నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. కార్పొరేటర్ లు నల్లా స్వరూపరాణి, సుధాకర్ రెడ్డి, గుజ్జుల వసంత, మహేందర్, నాయకులు బొందిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బంక సరళ, సంపత్ యాదవ్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై పరిశీలన

**భీమదేవరపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త:**



ముల్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ క్షయవ్యాధి సలహాదారులు డాక్టర్ బ్లెస్సి సందర్శించారు. శుక్రవారం రోజున డాక్టర్ బ్లెస్సి ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శించి టిబి యుక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రంలోని తెమడ పరీక్షలు చేసే ల్యాబ్ ను, క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు, వ్యాధిగ్రస్తులకు అందించే సేవలు ,మందులసరఫరా, సిబ్బంది పర్యవేక్షణ అన్ని రికార్డులు పరిశీలించి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి టీబీ నోడల్ పర్సన్ రాజయ్య, ల్యాబ్ ఇంచార్జ్ సురేందర్, సిబ్బంది మల్లేశ్వరి జ్యోతి రత్న భారతి రాజు వరిజా స్వరూప రాజేందర్ రవి సంపత్ ఆశా కార్యకర్త పొదిలి తదితరులు పాల్గొన్నారు

## న్యూ పీజీ హాస్టల్‌లో కిచెన్ వసతి కల్పన

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ న్యూ పి.జి.హాస్టల్ రూ.40.00 లక్షలతో అదనపు కిచెన్ వసతిని కల్పించారు. శుక్రవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ప్రారంభించారు. 3800 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 600మంది విద్యార్థుల కు అదనపు కిచెన్ అవసరాలు పూర్తి చేశారు.



# వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా దీపావళి లక్ష్మీపూజలు

జనగామ టౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త : దీపావళి సందర్భంగా ఆనవాయితీలో భాగంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో దీపావళి లక్ష్మీపూజలు శుక్రవారం



ఘనంగా నిర్వహించి అనంతరం ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, ఏఎంసీ



వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు (శివ), డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్, నామాల శ్రీనివాస్, నాగబండి రవీందర్, తోటకూరి రమేష్ యాదవ్, ఎండీ భాషుమియా బంధకుమార్, పర్ష సిద్దేశ్, వ్యాపారులు పజ్జూరి జయహరి, కనుగంటి ముత్తయ్య, మాశెట్టి వెంకన్న, మాశెట్టి అశోక్, బచ్చు రమేష్, గాదె శ్రీనివాస్, యంసాని శ్రీనివాస్, ద్వారక బజాజ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, రైతుసంఘం నాయకులు చందునాయక్, బిర్రయ్య, దాడువాయి మధు,హమాలీ సంఘం నాయకులు రాజు, వీరస్వామి, సిద్దయ్య, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

## - సీఐ ముస్కు అబ్బయ్య

నర్మెట, అక్టోబరు 24 ప్రభాతవార్త : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, అలాగే విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని సిఐ ముస్కు అబ్బయ్య తెలిపారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం నర్మెట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్‌హౌస్ కార్యక్రమంలో విద్యార్థులకు పలువిషయాలపై ఆయన అవగాహన కల్పించారు. ఆయుధాలు వాటి వినియోగం సైబర్‌నేరాలు ప్రస్తుత సమాజంలో చోటు చేసుకుంటున్న పలువిషయాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ నైనాల నగేష్, ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ సొద వేణు, సిబ్బంది రహమత్ అలీ, రాజు, భాస్కర్, రాము, రమేష్, హమీద్, మల్లయ్య, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.




# పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## - మార్కెట్ వైస్‌చైర్మన్ సాయికృష్ణ

కొడకండ్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త : రైతులు పండించిన ప్రతీ ధాన్యంగింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ ఈరెంటి సాయికృష్ణ తెలిపారు. కొడకండ్ల మండలంలోని ఏడునూతల గ్రామంలో ఏర్పాటుచేసిన ఐకెపిసెంటర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ వైస్ చైర్మన్ సాయికృష్ణ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఏ విధంగా నష్టంరాకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తనదృష్టికి



తీసుకురావాలని కోరారు. అదేవిధంగా రైతులు కొనుగోలుకేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. కొడకండ్ల మార్కెట్ పరిధిలోని ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులకు అవసరమైన గన్నిబస్తాలు, తాడిపత్రిలు, తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలనీ ఐకెపి సెంటర్ నిర్వాహకులకు సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు మౌళిక వసతులతో పాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, కీసర సునీల్‌రెడ్డి, మురారిశెట్టి అంజయ్య, ఎండి.ఖలీం, పసునూరి మధుసూదన్, మసురం రవీందర్, ఏఎంసీ డైరెక్టర్లు వలబోజు రమేష్, బత్తుల వెంకన్న, నామాల ఈదయ్య, బానోతుయాకూబ్, గ్రామపార్టీ అధ్యక్షులు వెంకన్న, సోమారపు శ్రీకాంత్, వెలికట్టె వెంకన్న, ఉప్పలయ్య, శ్రీనివాస్, మల్లేశ్, ఎల్లయ్య, నాగరాజు, రాములునాయక్ యూత్‌నాయకులు పాల్గొన్నారు.

# బిసిడబ్ల్యుఎఫ్ నూతన మండల కమిటి ఎన్నిక

బచ్చన్నపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త : బిసిడబ్ల్యుఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం బచ్చన్నపేట రెండవ మండల మహాసభ శుక్రవారం స్థానిక భావన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక రంగం జిల్లా కోశాధికారి అన్నెబోయిన రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం పాల్గొని మాట్లాడారు. బీసీడబ్ల్యూఎఫ్ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటీయు అనుబంధ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. బిసిడబ్ల్యుఎఫ్ తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా మానపల్లి భిక్షపతి, కార్యదర్శిగా తుడు మధు, ఉపాధ్యక్షులుగా బుర్రి సుధాకర్ , సహాయ కార్యదర్శిగా బత్తుల చంద్రయ్య, కమిటీ సభ్యులుగా గుండా రవి, మానపల్లి భూమయ్య, చిలుక కిష్టయ్య, గంధమల్ల స్వామి, రాలబండి కనకాచారి ఎన్నుకున్నారు.



# పరిశుభ్రతను పాటించండీ

## - మండల వైద్యాధికారి ఉదయ్‌కిరణ్

నర్మెట, అక్టోబరు 24 ప్రభాతవార్త : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి కాలానికనుగుణంగా వచ్చే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని నర్మెట మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రగిరి ఉదయ్ కిరణ్ అన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా మండలంలోని గిరిజనబాలికల ఆశ్రమపాఠశాల ఆదర్శపాఠశాల కస్తూర్బాబాలికల విద్యాలయంతో పాటుగా తరిగొప్పుల కస్తూర్బా బాలికల విద్యాలయాలలో శుక్రవారం వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు పూర్తిస్థాయి వైద్యపరీక్షలు నిర్వహించి దిక్సూచి హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా 695మందికి రక్తహీనత అయోడిన్ లోపము సిపిఆర్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సుకన్య, ఎంఎల్‌హెచ్‌పిలు ప్రశాంత్, మమతా, తేజస్విని, ఏఎన్ఎంలు సుల్తానా, కరుణ, సిబ్బంది, విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జనగామ వార్త



# యూనియన్ బ్యాంక్ సేవలు ప్రారంభించిన కలెక్టర్

జనగామ టౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త : బ్యాంకు సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలో కలెక్టరేట్ ఐడీఓసీ భవనం పక్కన యూనియన్ బ్యాంక్ శాఖ (యుబీఐ) సేవలను శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై యుబీఐ శాఖ సేవలు ప్రారంభించారు. అనంతరం



కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు సేవలను కలెక్టరేట్ దగ్గర ప్రారంభించినందుకు బ్యాంకు వారిని ఈసందర్భంగా అభినందించారు. బ్యాంకు సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటాయని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా అన్నిగ్రామాలలో మారుమూల



ప్రజలకు బ్యాంకు సేవలను అందించాలన్నారు. బ్యాంక్ అంటే ఒక నమ్మకంగా లోన్‌లను బ్యాంకు సేవలను అందిస్తున్నారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా బ్యాంకులు యాక్టివ్‌గా పాల్గొనాలని అన్నారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ బ్యాంకు సేవలను మరింతగా ప్రజలకు అందిస్తామన్నారు. ఖాతాదారులు అందరూ కూడా బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. రీజినల్ మేనేజర్ కమలాకర్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులకు మరిన్ని సేవలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏజీఎం శ్రీరామ్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు అన్యాయం చేస్తున్న డీలర్‌పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ హమాలీ పనిచేయుచున్న కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆయనపై చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కి తమ గోడును వినతిపత్రం అందించి హమాలీ కార్మికులు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం మాటాలడుతూ నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్ధన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గల హమాలీ కూటు, గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేయటం జరుగుచున్నది. గత పది రోజుల క్రితం పై కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్ ను తొలగించి నూతనముగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డీలర్షిప్ ఇవ్వటం జరిగినది. సాగర్ డీలర్ షిప్



తీసుకున్నా అనంతరం గత ఏడు సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాము లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదామును లీజుకు తీసుకోవడం జరిగినది. తేదీ 22 అక్టోబర్ 2025 నుండి మీ పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదు అని చెబుతూ, బీహార్ హ మాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేయడం జరుగుచున్నది. ఇలాంటి పరిస్థితుల్లో గత ఏడు సంవత్సరములుగా పై మూడు సిమెంట్ కంపెనీలలోని నర్సంపేట డీలర్షిప్ వద్ద పనిచేయుచున్న 40 మంది హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయి. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది. ఈ హమాలీ కార్మికులు గత కొన్ని సంవత్సరములుగా చేయుచున్న హమాలీ పనులపై హక్కు మాదే కనుక మా పనులు మాకు కల్పించాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి సిమెంట్ కంపెనీలకు సంబంధించిన నర్సంపేట డీలర్స్ అయినా శ్రీనివాసులు సాగర్‌లపై చర్యలు తీసుకొని సజావుగా మా కార్మికుల హమాలీ పనులు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్ధన్, ఇప్ప బాబు, కుమారస్వామి, ఐలయ్య పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## చిన్నారిని ఆశీర్వదించిపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన ద్వారకపేట వాస్తవ్యులు వేల్పుల కవిత భాస్కర్ దంపతుల కూతురు వేల్పుల ప్రణీత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ శుక్రవారం పాల్గొని చిన్నారిని ప్రణీతను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్రం కుమార్, కొమ్ము వినయ్, వేల్పుల కృష్ణ, మైదం రాకేష్, కొత్తగట్టు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓర్సు రాజేందర్

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన ఓర్సు రాజేందర్‌ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓర్సు రాజేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గంలో గత పదిహేను సంవత్సరాలుగా బీసీల బలోపేతానికి నిత్యం కృషి చేస్తున్న డ్యాగల శ్రీనన్న పోరాటాలను చూసి నేను కూడా బీసీ సమాజం మార్పు కోసం, అభివృద్ధి కోసం క్షేత్ర స్థాయిలో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ బీసీ ల సమస్యలపై పోరాటం చేస్తానని తెలుపుగా డ్యాగల శ్రీనన్న నన్ను గుర్తించి నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ నియమిస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందని అన్నారు. డ్యాగల శ్రీనన్న నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో బీసీల బలోపేతంతో పాటు ఐక్యత కోసం నావంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనన్న లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా నా నియామకానికి సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి ఓర్సు ముత్తయ్య, బీసీ సంఘం నాయకులు, ఓర్సు ఇంద్రయ్య, సాయికుమార్, సారంగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నకొడుకుపై దాడిచేసిన బాబాయ్

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త

కుటుంబ కలహాలతో సొంత అన్నకొడుకుపైల ఓ వ్యక్తి గొడ్డలితో దాడి చేసిన సంఘటన మండలంలోని రాములు నాయక్ తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తండాకు చెందిన భూక్య ప్రసాద్‌కు చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో బాబాయి అయిన భూక్య వీరన్న వీరి ఆలన పాలన చూసుకున్నాడు. గత కొంత కాలం నుంచి ప్రసాద్ తాగుడుకు బానిస కాగా ఇంట్లో తరుచుగూ గొడవలు జరుగుతున్నాయి. గురువారం సాయంత్రం గొడవ జరిగింది. అదేవిధంగా శుక్రవారం ఉదయం కూడా మరో మారు గొడవ జరగడంతో వీరన్న ప్రసాద్‌పై గొడ్డలితో దాడి చేశాడు. దీంతో ప్రసాద్ తీవ్ర గాయాలు పాలు కాగా చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎస్ఐ అరుణ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 22 షాపులకు 755 దరఖాస్తులు

నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త

నర్సంపేట ఎక్సైజ్ పరిధిలో వైన్ షాప్ టెండర్లకు 755 దరఖాస్తులు వచ్చినట్లు సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. 2025-27 సంవత్సరాలకు గాను వైన్స్ షాపు నిర్వాహణ కోసం ప్రభుత్వం టెండర్లు పిలువగా నర్సంపేట ఎక్సైజ్ పరిధిలో 22 షాపులకు గాను 755 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 27న కలెక్టర్ సమక్షంలో వరంగల్‌లోని ఉర్సు గుట్ట సమీపంలో గల నాని గార్డెన్స్‌లో దరఖాస్తుల దారుల సమక్షంలో డ్రా తీయనున్నట్లు తెలిపారు.

## మానవ మనుగడ కోసం మొక్కలు పెంచాలి

దుగ్గొండి, అక్టోబర్ 24., ప్రభాతవార్త



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ పక్వాడ్‌లో భాగంగా పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు పచ్చదనం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, సుశీల, విజయలక్ష్మి, సంధ్యారాణి, రజిని, ఎస్కే అహ్మద్, జుమ్మిలాల్, మహేష్, శ్రీనివాస్, పోలీసులు రంజిత్‌కుమార్, ప్రదీప్‌కుమార్, కత్తి రాజు, పూర్ణచందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

-డిఎంహెచ్ఓ డా. సాంబశివరావు

చెన్నారావుపేట, ఆక్టోబర్ 24, ప్రభాతవార్త



వైద్య సిబ్బంది ప్రజలకు ఏళ్లవేళలా అందుబాటులో ఉంటూ ఆరోగ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన రోగులను పరామార్శించి వారికీ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ఇంకా వ్యాపించే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల వారిగా తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని సిబ్బంది త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేర్ బేలుహ, హేమలత, సూపర్ వైజర్లు ప్రేమలత కీర్యా, ఫార్మసిస్ట్ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# బిట్స్ పాఠశాల అనుమతులు రద్దు చేయాలి

భూపాలపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో ని బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాల అనుమతులను విద్యాశాఖ అధికారులు తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు రవి పటేల్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ధర్నా, పాఠశాల ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ బాలాజీ పాఠశాలలో ఆడపిల్లలపై జరుగుతున్న ఆకృత్యాలను తీవ్రంగా ఖండించారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోషల్ మాధ్యమాల ద్వారా అసభ్యకర మెసేజ్లు చేస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న ఉపాధ్యాయులను కఠినంగా శిక్షి ంచాలని కోరారు. ఆడపిల్లలకు పాఠశాల దశలో కూడా రక్షణ లేకుండా పోతుందనీ, వ్యవహరిస్తూ పిల్లలపై చెడు



ప్రభావం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతకుముందు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రవి పటేల్ బిట్స్ బాలాజీ స్కూల్ వ్యవహారంలో పలుమార్లు జిల్లా విద్యాధికారి గారికి అనేక వినతులు పాఠశాల మీద ఇవ్వడం జరిగిందనీ, అయినా కూడా పాఠశాలను సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి వాటిపైన అధికారులు చర్యలు తీసుకోకుండా యాజమాన్యం కు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. పిల్లల తల్లిదండ్రులు నమ్మకం మీద పాఠశాలకు పంపిస్తే ఇలాంటి సంఘట నలు జరుగుతున్నాయనీ, బాలాజీ స్కూల్ కు పూర్తిస్థాయిలో అనుమతి లేకపోవడం వెంటిలేషన్, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, అనుమతులకు మించి పిల్లల్ని తరలించడం లాంటి ఎన్నో తప్పిదాలతో పాఠశాల నడుస్తుందనీ అన్నారు. అయినా కూడా కలెక్టర్, డీఈఓ ఎన్ని సార్లు వినతులు ఇచ్చినా కూడా స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తుందనీ అన్నారు. బాలాజీ స్కూల్ ను వెంటనే కలెక్టర్, డీఈఓ సందర్శించి బాలాజీ ఇంటిగ్రేటెడ్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని రవి పటేల్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాస్ ,రాంబాబు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో మెడికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, అక్టోబర్,24, ప్రభాతవార్త




భూపాలపల్లి పట్టణంలోని పాత జంగేడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ టు జెడ్ మెడికల్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు షాపు నిర్వాహకులు పూల బొకే అందించి స్వాగతం పలికారు. షాపును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. భూపాలపల్లి ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఔషధాలు, వైద్య అవసరాలన్నీ ఒకేచోట లభించే విధంగా మెడికల్ షాపు ను ప్రారంభించడం ఆనందకరమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష ్యంగా పనిచేయాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం దుకాణ యజమానులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే మెడికల్ సేవలను అందిస్తామన్నారు. అనంతరం నిర్వాహకులకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి అభినందించారు. ఎంచుకున్న రంగంలో దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## పలు శుభాకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

భూపాలపల్లి, అక్టోబర్24, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో మరియు పరకాల లో జరిగిన పలువురి వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పరకాల లలితా కన్వెన్షన్ హాల్లో జరిగిన లింగంపెల్లి రేణుక – కిషన్ రావు దంపతుల కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. పరకాల జి ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన అరికిల్ల పుష్ప – వీరయ్య దంపతుల కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. గణపురం మండలం బుద్దారం గ్రామంలో జరిగిన పంది పుష్పలత – మహేష్ దంపతుల కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక !! కట్కూరి రంజిత్ కూతురు జన్మదిన వేడుకలో పాల్గొన్నారు. గణపురం మండలం కర్కపల్లి గ్రామంలో జరిగిన బుర్ర వెంకన్న యాదవ్(లేట్) – భాగ్యలక్షి ్మ దంపతుల గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. భూపాలపల్లి మండలం మొరంచపల్లి గ్రామంలోని విజయబాలాజీ గార్డెన్లో జరిగిన బిల్లకంటి సరోజన చొక్కారావు దంపతుల కుమారుడి వివాహ వేడుకకు హాజరయ్యారు. భూపాలపల్లి క్రిష్ణకాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన కారపాక జ్యోతి రవీందర్ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. భూపాలపల్లి 9వ వార్డులోని జిఎంఆర్ కాలనీలో బల్ల సరిత – మహేందర్(అడ్వకేట్) గార్ల నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి హాజరయ్యారు.



## బిట్స్ స్కూల్ లైసెన్సును తక్షణమే రద్దు చేయాలి


భూపాలపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



భూపాల్ పల్లి బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను వెంటనే మూసి వేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బిట్స్ స్కూల్ ను వెంటనే మూసివేయాలని తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. పాఠశాలలో చదువుతున్న కొంతమంది విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా మెసేజ్లు పెడుతూ ఇబ్బందులకు గురిచేసిన ఉపాధ్యాయులను శిక్షి ంచాలని, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్కూల్ లైసెన్సును తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంటు ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి ఎస్పీ కే సాగర్ జిల్లా అధికారులను కోరారు. బిట్స్ స్కూల్ యాజమాన్యం అనుసరిస్తున్న విధానం పట్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ అందె భాస్కర చారి తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం పాఠశాలను ముట్టడించే కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కే సాగర్ మాట్లాడుతూ తెలంగాణలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా బిట్స్ పాఠశాలపై పలుమార్లు జిల్లా విద్యాధికారి కి ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో పుట్టగొడుగుల ప్రైవేట్ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులతో చెలగాటమాడుతున్నారని ఈ వ్యవహారాన్ని అధికార పార్టీ చూస్తూ మిన్న కుండి పోతుందన్నారు. పాఠశాలలో అర్హతలు లేకున్నా తక్కువ జీతాలతో ఉపాధ్యాయులను రిక్రూట్ చేసుకుని పిల్లల వద్ద అనేక రకాల ఫీజులు గుంజుతూ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులతో ఆటలాడుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యాలకు తలొగ్గి విద్యార్థులు భవిష్యత్తు ను ఆగమే గోచరంగా మారుస్తున్నారన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులను నానుడి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజ్ పురోహిత గణేష్ , తెలుగుదేశం పార్టీ తెలుగు నాడు విద్యార్థి విభాగం జిల్లా నాయకులు,ముఖ్య వంశీ కృష్ణ, తెలుగు యువత నాయకులు, గంధం రాకేష్, మామిడి శ్రీకాంత్,మహమ్మద్ అబ్బు, గంట అనిల్, ఓర్స్ పవన్, దారంగుల నితీష్, ఓర్స్ అరుణ్, దారంగుల జస్వంత్, వల్లపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు**



భూపాలపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భూపాలపల్లి డిపో నుండి కార్తీక మాసంలో ప్రముఖ శైవ క్షేత్రాలకు పంచారామాలు అమరారామం, ద్రాక్షారామం , సోమారామం, క్షీ రారామం , కుమారారామం, అరుణా చలం, రామప్ప, అన్నవరం, బద్రాచలం, కాళేశ్వరం, వేములవాడ ప్రయాణికులు కోరుకున్న పుణ్యక్షేత్రాలు 36 మంది భక్తులు ఉంటే బస్సు బుకింగ్ చేసుకునే సదుపాయం భూపాలపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు గారు ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9959226707, 9701967519 సంప్రదించగలరని ఆమె కోరారు.

## విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

**-ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్24, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ హెచ్చరించారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ను తనిఖీ చేసి స్కూల్ పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టీచర్ల మధ్య విభేదాలు పాఠశాలపై నిర్లక్ష్యం చూపడం బాధాకరం అన్నారు. పాఠశాలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిఈవోకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రేవంత్ సర్కార్ విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేస్తుందని ఉపాధ్యాయులు కూడా ఆ బాధ్యతను గుర్తుంచుకొని మెలగాలన్నారు. మోడల్ స్కూల్ అంటే అందరికి ఆదర్శం కావాలని సమస్యలకు కేంద్రంగా మారకూడదని హెచ్చరించారు.

## సృష్టికి ప్రతి సవాల్ విసిరింది తెలంగాణ కళ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :



సృష్టి కి ప్రతి సవాలు విసిరింది తెలంగాణా కళ" అని హైదరాబాద్, డిపార్టుమెంటు అఫ్ లాంగ్వేజ్ అండ్ కల్చర్, గవర్నమెంట్ అఫ్ తెలంగాణ సంచాలకులు డాక్టర్ నరసింహ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్లో శుక్రవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ రావు 9 వ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా విచేసి, కాళోజి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి "సాయుధపోరాటం, తొలి మలి దశ ఉద్యమాలు, కవిత్వం" పై స్మారక ఉపన్యాసం చేశారు. తెలంగాణ కేంద్రబిందువు వరంగల్ అని, కాళోజి స్వేచ్ఛకు, ఇచ్చకు, ప్రతీకా అని, మనస్సు చొప్పింది బహిరంగంగా వెల్లడించే మనస్తత్వం అన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కవులపాత్ర, వారి కవిత్వ పాత్ర అమోఘం అన్నారు. డాక్టర్ అంపశయ్య నవీన్, పొట్లపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. వి.ఆర్. విద్యార్థి కాళోజి ఫౌండేషన్ గురుంచి వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం స్మారక ఉపన్యాస కర్తను పరిచయం చేశారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.




# విశ్రాంత ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్24, ప్రభాతవార్త:**

జిల్లాలో విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేసి తమ ఆత్మగౌరవాన్ని కాపాడాలని విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంక బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోతు కిషన్‌నాయక్, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్‌లు కోరారు. శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను కలశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 మార్చి నుండి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ పొందిన ఏ ఒక్కరికి ప్రభుత్వ ప్రయోజనాలు




అందలేదన్నారు. పిల్లల పెళ్లిల్లు, చదువులు, ఇల్లు కట్టుకున్న అప్పులు, బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి విశ్రాంత ఉద్యోగులు బకాయిలు ఇప్పించేలా చూడాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్, చంద్రమౌళి, యోగేశ్వర్‌రావు, నాగయ్య, రామయ్య, యాదగిరి, ఉమాదేవి, పద్మావతి, నిరంజన్‌రెడ్డి, ఇమామ్, విజయకుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి కార్మిక వ్యతిరేక చట్టాలు కార్మికులకు గొడ్డలిపెట్టు

**-సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్**

**గార్ల, అక్టోబర్24, ప్రభాతవార్త:**




కేంద్రంలో బీజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు కార్మిక వర్గానికి గొడ్డలిపెట్టులాంటిదని సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. శుక్రవారం గార్లలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పాండు అధ్యక్షతన జరిగిన తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వం కార్పోరేట్ విధానలను అనుసరిస్తూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తున్నారని, కార్మికుల పనిగంటలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని జి.పి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కారోబార్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు అందించి పథకాల అమలులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రానున్న రోజుల్లో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలకు కార్మికులు కలసి రావాలని పిలుపునిచ్చారు. ముందుగా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి యూనియన్ జెండాను రాష్ట్ర అధ్యక్షుడు గ్యారా పాండు ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు అమరజీవి బూడిద అరుణ్‌గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ మహాసభలో వంగూరి రాములు, ఎస్.రమా, చాగంటి వెంకటయ్య, కందునూరి శ్రీనివాస్, రామకృష్ణ, కుంట ఉపేందర్, ఆకుల రాజు, నాగన్న, అప్పిరెడ్డి, సత్యవతి, దాస్, దస్తగిరి, రాష్ట్ర నలు మూలల నుండి పెద్దఎత్తున జి.పి కార్మికులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందిని నియమించాలని సిపిఎం ధర్నా

**గార్ల, అక్టోబర్24, ప్రభాతవార్త:**

మండలంలోని పినిరెడ్డిగూడెం పల్లె దవాఖానలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, నాగమణి, ఎల్లయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామస్థులతో కలసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దవాఖానలో బి.పి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాదులతో పాటు అన్ని రకాల మందులు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, బాల, సీతారాం, భద్రు, లింగమ్మ, శారధ, ద్వాలి, మౌనిక, సీత, నారాయణ, పుల్లయ్య, ఎల్లయ్య, వీరు, ఛత్రియా, బిక్షం, రాందాస్, భద్రు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీచైతన్య విద్యార్థులు

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్24, ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ మధార్ తెలిపారు. కరాటేలో అండర్–17విభాగంలో షేక్ హసనైన్, తైక్వాండోలో అండర్–14విభాగంలో మనశ్రీ, కబడ్డీ అండర్–14 విభాగంలో ద్వితీయస్థానం సాదించారు. ఈ పోటీల్లో ప్రణితశ్రీ, కార్తికరెడ్డి, అశ్రిత, వర్షిత్‌మౌర్య, విశాల్, రుష్మితలు ప్రతిభ కనభర్చి జోనల్‌స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు స్కూల్ చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం చైతన్‌లు ప్రత్యేకంగా అభినందించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, కోఆర్డినేటర్లు పార్వతి, గౌతమిలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి యాకయ్య, డీన్ నరేష్, మల్లేశం, సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సర్వతోముఖాభివృద్ధి

**గార్ల, అక్టోబర్24, ప్రభాతవార్త:**



విద్యార్థులు చదువుతోనే సర్వతో ముఖాభివృద్ధి సాదించవచ్చని గార్ల మండల విద్యాశాఖ అధికారి మంకిడి వీరభద్రం తెలిపారు. శుక్రవారం అక్షరమాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బేతి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శేరిపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన నోట్‌బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ కార్యక్రమంలో ఎంఈవో ఉపాద్యాయులతో కలసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలోపేతమైన ప్రాథమిక వైద్య, విద్యార్థి ప్రగతి కోసం ఫౌండేషన్ వ్యవస్థాపించి విద్యార్థుల అభ్యున్నతికి తమవంతుగా కృషిచేయడం అభినందనీయమన్నారు ప్రధానోపాద్యాయులు బాప్‌చంద్, విశ్రాంత ఉపాద్యాయులు వజ్రం నాగేశ్వర్‌రావు, నిఖిల్, దేవిక, లలితకుమారి, వీరభద్రం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్

**బయ్యారం, అక్టోబర్24, ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని కేజీబివి పాఠశాల విద్యార్థినిలకు శుక్రవారం బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్‌హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థినిలకు స్టేషన్‌లో నిర్వహించే కార్యకలాపాలను వివరించారు. ఓపెన్‌హౌజ్ కార్యక్రమంలో భాగంగా ఎస్సై తిరుపతి విద్యార్థినిలకు పోలీసుల విధులు, ఆయుధాల పనితీరు, స్టేషన్ రికార్డులు, నిర్వహణ, రిసెప్షన్ వ్యవస్థ, కమాండ్ కంట్రోల్‌రూం, సీసీ కెమెరాలు తదితర అంశాలపై వివరించి విద్యార్థినిల సందేహాలను నివృత్తి చేశారు. డయల్ 100, షీ టీమ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రత నియమాలు, బందోబస్తు అవశాలను వివరించారు. ఓపెన్ హౌజ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీసుల రోజువారి విధులు, భద్రతా చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై అవగాహన పెంపొందుతారని ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మైబూబి, ఏఎస్సై శ్రీనివాస్ రావు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ కనక తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణాకు కొమ్ముకాస్తున్న అధికారులు..?

**-కలప తరలిస్తుండగా పట్టుకొని వదిలేసినట్లు అరోపణలు**

**బయ్యారం, అక్టోబర్24, ప్రభాతవార్త:**

ఏజెనీ మండలమైన బయ్యారంలో అక్రమ కలప రవాణాకు కొందరు అధికారులు కొమ్ముకాస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితె గత మూడు రోజుల క్రితం మండలంలోని పందిపంపుల అటవీ ప్రాంతం నుండి కొందరు వ్యక్తులు అక్రమంగా కలపను ట్రాక్టర్‌లో తలిరస్తున్న క్రమంలో ఫారెస్ట్ అధికారులు, కొన్ని పత్రికల విలేఖరులు వారితో సెటిల్‌మెంట్ చేసుకొని సదరు ట్రాక్టర్‌ను వదిలేసినట్లు మండలవ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సెటిల్‌మెంట్‌లో లక్షల్లో చేతులు మారినట్లు పలువురు గుసగుసలాడుకుంటున్నారు. అక్రమ కలప రవాణాదారులతో కొంతమంది ఫారెస్ట్ అధికారులు లోపాయికారి ఒప్పందాలు చేసుకొని బినామిల ద్వారా గత కొన్ని నెలలుగా భారీమొత్తంలో చేతులు మారుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పట్టుకున్న ట్రాక్టర్‌ను విడిచిపెట్టిన అధికారి ఎవరు..?, అక్రమ పొడు చేసే వారు ఎవరు..?, ఎన్ని రోజులుగా ఈ తంతు జరుగుతుంది అనే విషయాలపై ఫారెస్ట్ ఉన్నతాధికారులు విచారణ చేస్తే గాని బయ్యారం ఫారెస్ట్ రేంజ్‌లో ఏం జరుగుతుందో అసలు విషయం బయటపడే అవకాశం ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చలను వివరణ కొరగా ఎలాంటి కలప ట్రాక్టర్‌ను ఆపలేదని, ఎవరితో సెటిల్మెంట్ జరుగలేదని ఇది అవాస్తమని తెలిపారు.

## బయ్యారం కాంగ్రెస్ పార్టీలో కలహాలు..

**-పార్టీ మారనున్న పలువురు నాయకులు..?**

**బయ్యారం, అక్టోబర్24, ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తారాస్థాయికి చేరి ఒకరినొకరు బహిరంగంగా సోషల్ మీడియాలో విమర్శించుకునే వరకు వెళ్లింది. ఈ మద్య కాలంలో కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకోవడం, పోలీస్ స్టేషన్‌లో కేసుల వరకు వెళ్లడంతో మనస్థాపం చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్, బిజెపి పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. బయ్యారం కాంగ్రెస్‌పార్టీలో చెలరేగిన అంతర్గత కలహాలకు స్వస్తి చెప్పే విధంగా ఎవరు ప్రయత్నించకపోవడంతో పార్టీకి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలాగే కొన్ని రోజులు జరిగితే బయ్యారంలో కాంగ్రెస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని పార్టీని వీడే నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీలో అవమానాలు, ఇబ్బందులు తట్టుకోలేక ఇతర పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్24, ప్రభాతవార్త:**

ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని గుమ్మునూరు, సుందరయ్య నగర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కాలనీలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడేను పరిశీలించి తిమోపాస్, బ్లీచింగ్‌ను చల్లించడం జరిగిందన్నారు. వీటి ద్వారా దోమల అభివృద్ధి చెందకుండా ఉంటుందన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టడంతో గత ఏడాదితో పోలీస్తే ఈసారి డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా కేసులు తక్కువగానే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయకుమారి, ఆశా వర్కర్ ఉమ, కమల, సిబ్బంది పాల్గొన్నారు.



## కుటుంబాన్ని పరామర్శ :

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

నెల్లికుదురు,అక్టోబర్ 24,(ప్రభాతవా



మ్రహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి సతీమణి ఫర్నే రమాదేవి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వారి ఇంటి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని పరామర్శించి,మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చందు రాజు,సురేష్ పాల్గొన్నారు.

## నీట్లో ఎంబిబిస్ సీట్ సాధించిన అక్షయ్ మాస్ సంస్థ రూ. 20 వేలు ఆర్థిక సహాయం

నెల్లికుదురు అక్టోబర్ 24,(ప్రభాతవా

మన తరం ఆలోచన విధానాన్ని అనుసరించి రాబోయే తరం అవలంబించే దిశగా అనుక్షణం యువత భవిష్యత్ కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపుతూ పేద మధ్యతరగతి కుటుంబాలలో మాదిగ విద్య కుసుమాలకు వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ఎంబిబిస్ భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీలో సీట్ సాధించిన మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన జెల్ల అనిల్ కుమార్, శిరీష దంపతుల కుమారుడు జెల్ల అక్షయ్ కుమార్ నిరుపేద కుటుంబం కావడంతో మహా అది సేవ సమితి



మాస్ సంస్థ అండగా నిలిచింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు తల్లిదండ్రులు వ్యవసాయ కులీలు కావడంతో విద్యకు ఆటంకం కలుగుతుందని భావించి మాస్ సంస్థ చేస్తున్న నిరుపేద మాదిగ విద్యార్థుల ఉన్నతచదువులకై అందిస్తున్న ప్రోత్సాహక సహాయ సహకారాలను తెలుసుకొని నాకు ఆర్థిక సహాయం చేయగలరని సంప్రదించగా స్థానిక మాస్ సభ్యులా ద్వారా పూర్తిస్థాయి విచారణ అనంతరం వారికి ఈ రోజు సంస్థ సలహా మండలి తుది నిర్ణయం వారి ఆదేశాల మేరకు మాస్ సంస్థ సభ్యులు డా. అలువాల విజయ్ కుమార్, డా. సీనపెల్లి విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో అక్షయ్ కుమార్ కి కాలేజీ హాస్టల్ ఫీజు కోసం రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సంస్థ నిరుపేద మాదిగ విద్యార్థుల ఉన్నత విద్యను అభ్యసించే దశలో, ఫీజులు కట్టలేని, పెండింగ్ లో ఉన్న, సర్టిఫికెట్లు తీసుకోలేని పరిస్థితి ఉన్నవారికి, ఆర్థిక పరిస్థితిని విచారణ రిపోర్ట్ ఆధారంగా సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. సంస్థ సభ్యులు ఏఈవో మంగళపెల్లి భరత్ చంద్ర, సామాజిక కార్యకర్త రాయిశెట్టి యాక్నేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు వివరాలను తరగతిగా పూర్తి చేయాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల

నరసింహులపేట అక్టోబర్24 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటల వివరాలు తరగతిగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల వ్యవసాయ సిబ్బందికి సూచించారు శుక్రవారం మండలంలోని బొజ్జన్నపేట రెవెన్యూ గ్రామంలోని గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల పంటల వివరాలు ఎంత శాతం పూర్తి అయ్యాయని అడిగి తెలుసుకుని అనంతరం పంటలను పరిశీలించి ఆమె మాట్లాడుతూ జిల్లాలోని రైతులు సాగు చేసిన ప్రతి ఎకరం పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏవో వినయ్ కుమార్ గ్రామ విస్తరణ అధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్

నర్సింహులపేట అక్టోబర్24 (ప్రభాతవార్త

హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫ్లలం



చెందిందని డోర్నకల్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు శుక్రవారం మండలంలోని గోపాతండకు చెందిన అశ్విర సురేష్ తనయుడు పుట్టినరోజు వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు రావడం కోసం ఎన్నో హామీలు ఇచ్చి అధికారులకు వచ్చినా అనంతరం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించానన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు లింగ నాయకి రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై పనిముట్ల కోసం దరఖాస్తులు స్వీకరణ

### మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

నరసింహుల పేట అక్టోబర్ 24 ప్రభాత వార్త

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ పరికరాలు బ్యాటరీ చేతి పంపు స్పేర్ పంపు బ్రష్ కట్టర్స్ ఇట్టి పనిముట్లు ఎస్సీ ఎస్టీ రైతులకు మరియు జనరల్ మైలా రైతులకు 50 శాతం సబ్సిడీ ఇతరులకు 40 శాతం సబ్సిడీపై



అందించడం జరుగుతుందని కావలసిన రైతులు ఈనెల 25 లోపు సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.

## వర్షం కు దెబ్బతిన్న వరి పంట

నేలకొండపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త:

ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షం కు దెబ్బతిన్నది. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన వరి పంట నేలకు వాలింది. మరో వారంలో వరి కోతకు సిద్ధమవుతున్న తరుణంలో వర్షం రూపంలో రైతుల నోటి పాలైంది. అనంతనగర్ గ్రామానికి చెందిన ఆనం వెంకటరెడ్డి తనకున్న రెండు ఎకరాలతో పాటు మరో రెండు ఎకరాలు కౌలు కు తీసుకుని వరి సాగు చేశాడు. పంట కోత దశలో ఎడతెరిపి లేని వానల వలన వరి కంకులు నేలకు వాలింది. అయితే ఆ పంట చేతికి రావటం కష్టమని ఆవేదన చెందుతున్నాడు. తనకు దాదాపు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి నష్టపోయినట్లు వాపోయారు. ప్రభుత్వం నేలకు పడిపోయిన వరి పంట పొలాలను పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.



# తొర్రూరు వార్త

## నిత్యజీవిత ఉపకరణాల దీర్ఘకాల మన్నికకు దాగి ఉన్న మూలకం, రాగి

### రాగి దేశ ప్రగతి కోసం, స్థిరమైన జీవన విధానం వైపు దృఢమైన అడుగు

### ఆయుష్షును నిర్ణయించే పదార్థం రాగి సీనియర్ జర్నలిస్ట్ గాడిపెల్లి మధు

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఒక ఇంట్లోకి అడుగుపెడితే, అందరికీ సుపరిచితమైన పరికరాలు కనిపిస్తాయి, సున్నితంగా తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్, మూలలో నడుస్తున్న ఫ్రిజ్, వారానికొకసారి పని కోసం సిద్ధంగా ఉన్న వాషింగ్ మెషీన్, లేదా వేడిని తట్టుకుంటూ ఎయిర్ కండిషనర్, ఇవే ఆధునిక జీవితానికి వెన్నెముక అని సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధు తెలియజేశారు. మనం వీటిపై ప్రతిరోజూ ఆధారపడతాం, కానీ వీటిలో కొన్ని ఎందుకు ఎక్కువకాలం పనిచేస్తాయో లేదా ఎందుకు త్వరగా చెడిపో తాయో అని మనం అరుదుగా ఆలోచిస్తాం. చాలా మంది వినియోగదారులు ధర ఆధారంగా ఇంట్లో వాడే విద్యుత్ ఉపకరణాలను ఎంచుకుంటారు. తక్కువ ధరలో ఉత్తమమైనదాన్ని తీసుకోవడం సహజమే. కానీ ఒక ఉపకరణ అసలు విలువ దాని ప్రారంభ ధరలో కాకుండా, అది ఎంతకాలం పనిచేస్తుందో, ఎంత విద్యుత్ వాడుతుందో, ఎంత తరచుగా దాన్ని మరమ్మతు చేయాల్సి వస్తుందో అనేదానిలో ఉంటుంది. మొదట చవకగా కనిపించే పరికరం, తరచుగా మరమ్మతుల వల్లో లేదా విద్యుత్ బిల్లు పెరిగినప్పుడు, అత్యంత ఖరీదైనదిగా మారిపోతుంది. ఈ యంత్రాల లోపల, వాటి పనితీరు మరియు ఆయుష్షును నిర్ణయించే



ఒక దాగిన పదార్థం ఉంది, అదే రాగి. మనకు కనిపించకపోయినా, ఇది ఫ్యాన్‌లు, పంపులు, కంప్రెసర్లు నడిపే మోటార్లలో చుట్టుకుని ఉంటుంది. నిజానికి రాగి మన ఇళ్లలో నిశ్శబ్దంగా పని చేసే హీరో రాగి, విద్యుత్‌ను అత్యంత సమర్థవంతంగా ప్రసారం చేస్తుంది, మరియు వేడిని తట్టుకుంటుంది, అందువల్ల భారతదేశంలోని వేడి, తేమ వాతావరణంలో కూడా పరికరాలు సుస్థిరంగా పనిచేస్తాయి. యంత్రాలు ఎక్కువకాలం పనిచేస్తే, కుటుంబాలు వాటి మరమ్మతులకూ, మార్పులకూ తక్కువ ఖర్చు చేస్తారు, అలాగే వ్యర్థాలు కూడా తక్కువగా చెత్తమైదానాల్లో చేరతాయి.పరికరాల దీర్ఘాయుష్షు కేవలం సౌకర్యం గురించే కాదు !! ఇది పర్యావరణంపై ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. ఎక్కువకాలం పనిచేసే యంత్రాలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గిస్తాయి, కొత్త ముడిసరుకులపై డిమాండ్‌ను తగ్గిస్తాయి. మరియు వాటిని రీసైకిల్ చేసే సమయానికి, రాగి వంటి పదార్థాలు తమ నాణ్యత కోల్పోకుండా మళ్లీ వాడుకోవచ్చు !! ఇది భారతదేశం వనరులను సమర్థంగా వినియోగించే సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేయడంలో సహాయపడుతుంది అని అన్నారు. కుటుంబాల కోసం, దీర్ఘకాలం పనిచేసే ఉత్పత్తులను ఎంచుకోవడం అంటే తక్కువ దెబ్బతినే పరికరాలు, తక్కువ విద్యుత్ బిల్లు. దేశ ప్రగతి కోసం, ఇది తక్కువ వ్యర్థాలు, వనరుల సమర్థవంతమైన వినియోగం రాగి, మరియు రాగి స్థిరమైన జీవన విధానం వైపు దృఢమైన అడుగు అని సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధు తెలియజేశారు.

## ఘనంగా అయ్యప్ప భక్తుల శరణ ఘోష భజనలు

నేలకొండపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త:

అయ్యప్ప మాలధారణ భక్తులు శుక్రవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వాములు చేసిన శరణ ఘోష మారుమోగింది. అయ్యప్ప భజన, ఆటా. పాటలతో అందరూ సందడి చేశారు. అనంతరం, అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలని చెప్పారు.

## రైతులకు ధాన్యం బోనస్ చెల్లించాలి

*గూడూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

యాసంగి వరి పంటకు సంబంధించి రైతులకు ఇవ్వాల్సిన బోనస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నరసయ్య డిమాండ్ చేశారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. యాసంగి ధాన్యం రైతుల నుండి సేకరించి ఇప్పటికీ నాలుగు మాసాలు కావస్తున్న ప్రభుత్వం ఇస్తామన్న




బోనస్ ఇంతవరకు రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయలేదని ఆరోపించారు. యాసంగి బోనస్ ఇవ్వకుండానే తిరిగి వానాకాలం పంటలకు కూడా బోనస్ ఇస్తామని చెప్పడం రైతులను మోసగించడమే అవుతుందని, కేంద్ర ప్రభుత్వం రైతుల నుండి మొక్కజొన్న, పత్తి పంటలను మద్దతు ధరకు కొంటామని చెప్పి ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోగా అధిక వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయి వచ్చిన కాస్త దిగుబడి ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తున్నదని రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ వెంటనే దృష్టి సాధించాలని కోరారు . ఈ సమావేశంలో బానోతు లాలు, చదవాల నర్సయ్య, ఉదయగిరి మల్లయ్య, బానోత్ చందు, ధారావత్ మంగిలాల్, బానోత్ యాకూబ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ సాయం

*గూడూరు అక్టోబర్ 24 ప్రభాతవా*

పట్టణంలోని చంద్రుగూడెం గ్రామానికి చెందిన తవ్వల పాపయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంపత్ రావు, కటార్ సింగ్, వెంకన్న, రహీం పాష, హరీష్, రాజారాం, రాములు పాల్గొన్నారు.

## టేకులగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

*అక్టోబర్ 24 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ టేకులగూడెం గ్రామ లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,పోలపల్లి.రాంమూర్తి ఆధ్వర్యంలో తన సగృహం వద్ద వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వరంగల్, డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్,వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 100 మంది పైగా యువకులు,వృద్ధులు పేదవారు పాల్గొని పరీక్ష



చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారికి.ఉచితంగా కంటి ఆపరేషన్, షుగర్ మందులు ఉచితంగా పంపిణీ చేస్తామని,టేకులగూడెం గ్రామ లోనీ పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్రాష్ట్ర,నాయకులు,పోలపల్లి.రాంమూర్తి అన్నారు. ఈకార్యక్రమంలో డా.అగర్వాల్ కంటి హాస్పిటల్ డా.హరి కృష్ణ,హరీష్ (టెక్నీషియన్), లక్ష్మీ ్మ నారాయణ న్యాతగని( బిజినెస్ మేనేజర్)రవి కుమార్ పిల్లి, మోహన్ డయాబేటిక్స్ సంబంచి శ్రవణ్, ప్రమోద్, స్వాతి, 64 వ డివిజన్ టేకులగూడెం,నాయకులు,పసునూరి.రమేష్, మహేందర్ రెడ్డి, వీరాచారి, పోలు.శివ ప్రసాద్, మాచర్ల.వెంకన్న,శాంతి కుమార్, గ్రామస్తులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్ టి ఈ ఎం 60 శిక్షణ శిబిరం సందర్శించిన కలెక్టర్ స్నేహ శబరీష్

*అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఐటీడీఏ ఏటూర్ నాగారం ఆధ్వర్యంలో ఇంటర్ ఎంపీసీ మరియు బైపీసీ విద్యార్థులకు ఐఐటి మరియు ఎంబిబిఎస్ లో ప్రవేశానికి అవసరమైన జేఈఈ మరియు నీట్ ఎంపిక పరీక్ష సన్నద్ధతకై శిక్షణ ఇస్తున్న షెడ్యూల్డ్ ట్రైబ్ ఇంజనీరింగ్ అండ్ మెడిసిన్ 60 ( ఎస్ టి ఈ ఎం ) శిక్షణా శిబిరాన్ని శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులను ఈ దిగువ విషయాలను అడిగి తెలుసుకున్నారు. టైం టేబుల్ నిర్వహణ,, బోధన అభ్యసన నిర్వహణ కార్యక్రమం వివరాలు, పూర్తయిన సిలబస్ వివరాలు, స్టడీ మెటీరియల్, పరీక్షల నిర్వహణ రిపోర్టు ప్రశ్నాపత్రాల తయారీ, బాలుర బాలికల పేరు పేరు వసతి గృహముల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిటిడిఓ హనుమకొండ ప్రేమ కళ, ఆర్ సి ఓ, డి ఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.








## బిజేపి జిల్లా అధ్యక్షునికి పరామర్శ

*కేసముద్రం , అక్టోబర్ 24, ప్రభాతవా*

ఇటీవల మాతృ వియోగానికి గురైన కేసముద్రంకు చెందిన బిజేపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోత్




హుస్సేన్ నాయక్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు తల్లి వల్లభు లక్ష్మి ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ , ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి, ఉపాధ్యక్షురాలు నగరబోయినచంద్రకళ, సీనియర్ నాయకులు మల్యాల రాములు,జాటోత్ నరేష్,జాతోత్ రమేష్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

*గూడూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

గూడూరు పోలీస్ స్టేషన్లో శుక్రవారం పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పలు పాఠశాలల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో నిర్వహించే విధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి ఐ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు, విద్యార్థులకు విశ్వాసాన్ని పెంపొందింప చేసేందుకు



ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు ప్రజల సురక్షి త జీవనానికి అంకితభావంతో పనిచేస్తారని, సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించేలా, బాధ్యతతో ప్రవర్తించేలా ప్రేరణ ఇవ్వడం కూడా తమ బాధ్యత అన్నారు. ప్రస్తుతం యువత ఎదుర్కొంటున్న డ్రగ్స్ వ్యసనం, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల పట్ల నిరక్ష ్యం వంటి సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని, రేపటి బాధ్యత గల పౌరులుగా సమాజం కోసం, దేశం కోసం మంచి పనులు చేయాలని కోరారు. పోలీస్ ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలు పోలీసులు -ప్రజల మధ్య దూరాన్ని తగ్గించి, పరస్పర విశ్వాసాన్ని బలపరుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎస్సై బి గిరిధర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేత

*కేసముద్రం, అక్టోబర్ 24, ప్రభాతవా*

క్తేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థానిక లక్ష్మి ్మ ఐరన్ షాప్ యజమాని కరివేదుల కృష్ణా రెడ్డి 20 వేల విలువైన 8 ఫ్యాన్లు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు. ప్రిన్సిపాల్ డా. డి. రాజు మాట్లాడుతూ కళాశాలకు విలువైన ఫ్యాన్లు అందచేసిన కృష్ణారెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. స్థానికులు కళాశాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని సంతోషం

# సీసీఐ కేంద్రాల్లో విక్రయించి మద్దతుధర పొందాలి

**- కపాస్ కిసాన్ యాప్‌లో**

**స్లాట్‌బుకింగ్ తప్పనిసరి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. జనగామ మండలంలోని ఓబుల్‌కేశవపూర్ గ్రామం లో గల శ్రీ వేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 8,110/ గా నిర్ణయించిందని, 8నుండి 12శాతంవరకు తేమ శాతం ఒక్కోశాతం పెరిగిన మేరకు, ధర కూడా



ఒక శాతం తగ్గుతుందన్నారు. 12శాతం కంటే ఎక్కువ తేమశాతం ఉన్న పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరని, రైతులందరు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇంటి దగ్గరే పత్తిని ఆరబెట్టుకొని సరైన తేమశాతం తీసుకొచ్చి మద్దతు ధర పొందగలన్నారు. ఈ సారి రైతుల సౌకర్యార్థం, పత్తి కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ విధానం ఉందని, పత్తి రైతులందరూ ఖచ్చితంగా, ముందస్తుగా కపాస్ కిసాన్ అప్ ద్వారా, జిన్నింగ్ మిల్లు ఎంపిక చేసుకొని, స్లాట్ బుక్ చేసుకొని, ఆ బుకింగ్ చేసుకున్న తేదీ ప్రకారం, సరైన తేమశాతంతో తీసుకువచ్చి, తమ పత్తిని అమ్ముకొని, కనీస మద్దతు ధర రూ. 8,110/ క్వింటాల్‌కి పొందాలన్నారు. స్లాట్‌బుక్ చేసుకునే విధానంవల్ల రైతులు జిన్నింగ్ మిల్లుల వద్ద రోజుల తరబడి వెయిట్‌చూసే అవసరం ఉండదన్నారు. స్లాట్ అందుబాటులో ఉన్నది చూసుకొని దానిప్రకారం సరిగ్గా తేమ ఉంచుకొని, జిన్నింగ్ మిల్లుకు తీసుకువచ్చి ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్ముకోవాల్సిందిగా సూచించారు. కపాస్ కిసాన్ అప్‌లో స్లాట్ బుకింగ్ నందు ఏమైనా సందేహాలున్నచో, మీ సమీప వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు గానీ లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని గాని సంప్రదించాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్త చర్యలు తప్పకుండ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, మార్కెట్ కమిటీ మెంబర్స్, సీసీఐ అధికారులు నర్సిరెడ్డి జిన్నింగ్ మిల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం చాలా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్

**-భూ సేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులను ఆదేశాలు..**

**-సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనుల్లో ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలి..**

**-ప్రాజెక్టు పురోగతిపై ప్రతి వారం సమీక్షలు నిర్వహించి, ప్రగతిని అప్‌డేట్ చేయాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ మొదటి, రెండు దశలకుభూ సేకరణ ప్రక్రియపై, ఎన్‌డీసీ, ఎల్పి, ఆర్‌అండ్‌ఆర్ మరియు ఇరిగేషన్, మెగా కంపెనీ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్న కాళేశ్వరం చాలా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ అని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి చేయడంలో భూ సేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులు, మ్యుటేషన్ ప్రక్రియలు, పరిహారం చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎన్‌డీసీ, భూ సేకరణ, ఆర్‌ఆర్, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనుల్లో ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు తగిన పరిహారం అందేలా, పునరావాస కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టు పురోగతిపై ప్రతి వారం సమీక్షలు నిర్వహించి, ప్రగతిని అప్‌డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులు, కాటారం తహశీల్దార్ నాగరాజు, నాయబ్ తహశీల్దార్ రామ్మోహన్ పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరుశాతం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరుశాతం పెంచి సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలిసి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, శానిటేషన్ తదితర అంశాలపై ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. జిల్లాలో సామ్ 188, మామ్ 840కేంద్రాల ఉన్నాయని ప్రత్యేక దృష్టి పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పౌష్టిక ఆహారం అందించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ పథకాలపై రూపొందించే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని సూచించారు. కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం కోడిగ్రుడ్లు, బాలామృతం, రైస్ క్రమం తప్పకుండా అందించాలన్నారు. స్టడీ మెటీరియల్ పిల్లలకు పంపిణీ చేస్తూ ప్రాక్టికల్స్ విధానం ద్వారా వారి మేధస్సును వెలికితీయాలన్నారు. ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ సమన్వయంతో కలసి పిల్లల ఆరోగ్య పరిస్థితులను షెడ్యూల్ ప్రకారం గమనిస్తూ ఉండాలన్నారు. హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు ఉంటాయన్నారు. అంగన్వాడి సిడిపివోలు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి రిజిస్టర్‌లను పరిశీలించి ఎమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, శిరీష, ఎల్లమ్మ, నీలోఫర్, కమల, లక్ష్మి, డాక్టర్ ప్రత్యూష, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీలో డిటెన్షన్ విధానాన్ని ఎత్తేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంకు పిడిఎస్యు ప్రధాన కార్యదర్శులు వంశీకృష్ణ రాచకొండ రంజిత్‌లు ఫార్మసీలో డిటెన్షన్ విధానం ఎత్తివేయాలని వినతి పత్రం అందజేశారు. డి టెన్షన్ విధానంవల్ల పేదవర్గాల విద్యార్థులు అన్యాయం జరుగుతుందన్నారు. కళాశాలలో క్వాలిఫైడ్ స్టాఫ్‌ను నియమించకుండా ల్యాబ్‌లు బాగు చేయకుండా ఒక్క సబ్జెక్ట్ ఫెయిల్ అయినా డిటెన్షన్ చేయడం అనేది విద్యార్థుల పట్ల యూనివర్సిటీ అధికారులకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలో లేని డి టెన్షన్ విధానాన్ని కేయూ లోనే ఎందుకు ఉంచారని, తక్షణమే డి టెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి, సాయి, మానస, ఆదిత్య, రఘురాం, రఘువరన్, శివ సాయి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ శాస్త్ర విభాగంలో సెమినార్ హాల్ ఆధునీకీకరణ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :



హ్యూమానిటీస్ బిల్డింగ్ లోని సెమినార్ హాల్‌ను ఆధునీకరించారు. 1600చదరపు అడుగుల విస్తీర్ణం,135 సీటింగ్ సామర్థ్యంతో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రూపాయలు 13లక్షలు వెచ్చించినట్లు డెవలప్మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్. వాసుదేవరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్. పి. రాజ్ కుమార్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ సుకుమారి, డాక్టర్ చిర్రా రాజు, అనిత రెడ్డి, ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య అమరావేణి, డాక్టర్ నరేందర్, డాక్టర్ మంజుల, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతావనికి బాలలే భారమా..?

**-బడికి దూరమై..**

**సమాజానికి దూరమై...**

**-పంచర్ దుకాణంలోనే**

**మగ్గుతున్న బాల్యం..!**

కాటారం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

పీడిత సమాజంలో పీడనకు ఒక వర్గం బాలలు బలవుతున్నారు. అందుకే బాలలు వేసే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేని స్థితిలో భారత సమాజం ఉందంటే అతిశయోక్తి కాదు. సమాజంలో మూడు వంతులుగా ఉన్న బాలల స్థితిగతులను పరిశీలించాల్సి ఉందే.

పేదరికం కారణంగా చదువుకి దూరమై కష్టతరమైన పనులు చేస్తూ గడపాల్సిన దుస్థితిలో బాలలు ఇప్పటికీ ఉన్నారు. కనీసం ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకునే చదువు వరకు కూడా వెళ్లలేకపోతున్నారు. 5 నుండి 14 ఏళ్ల వయసు ఉన్న బాల బాలికలలో ప్రతి 8 మందిలో ఒకరు తమ కోసమో, తమ కుటుంబం



కోసమో పొలబుగ్గల ప్రాయంలోనే పనివారుగా మారుతున్నారు. 29 శాతం ప్రాథమిక విద్యకు ముందే బడి మానేస్తున్నారు. వీరిలో అట్టడుగు వర్గాల పిల్లలే ఎక్కువగా ఉన్నారు. ఇప్పటికే చాల చోట్ల బాలలు యాచకులుగా, బాల కార్మికులుగా, వలస బాధితులుగా, నేరగాళ్లుగా తయారవుతున్నారు.

వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని గారెపల్లిలోని మహదేవపూర్ రోడ్ వైపున గల ఓ రెస్టారెంట్ సమీపంలో గల పంచర్ షాప్‌లో బాలకార్మికునితో పనులు చేపించుకుంటున్న సంఘటన శుక్రవారం 'ప్రభాతవార్త' కంటపడింది. పసి బాలుని భావి జీవితం పంచర్ దుకాణం మాటున గడవడం పలువురిని కంటతడి పెట్టించింది. అభం శుభం తెలియని బాలుడు తన భావి జీవితం ఎలా ఉండాలో కలలు గన్న ఆ పసి హృదయం విధి వక్రించి రోడ్డున పడేలా చేసింది. బాలకార్మికుల నిర్మూలన కోసం ఎంతో మంది నడుం బిగించి కార్యక్రమాలు చేపట్టిన అవి నీటి మీద మూటలు గానే మారిపోతున్నాయని చెప్పుకోవడానికి కాటారం మండలకేంద్రంలో జరిగిన దృశ్యం నిదర్శనంగానే నిలువక తప్పదం లేదు. ఏది ఏమైనా కానీ సదరు బాలుడు పొట్ట నింపుకోవడానికి చేస్తున్న ప్రయత్నం పలువురిని బాధపెట్టేలా చేసింది. ఇట్టి వెట్టిచాకిరికి ప్రేరేపించిన సదరు పంచర్ దుకాణ యాజమానిపై వెంటనే సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, అలాగే బాలకార్మిక వ్యవస్థపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.